1
నవతెలంగాణ
మహబూబ్‌నగర్
శుక్రవారం | నవంబర్ 08. 2024 | www.navatelangana.com

9,10 తేదీలలో ఓటర్ నమోదుకు ప్రత్యేక డ్రైవ్

- జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి విజయేందిర బోయి

నవతెలంగాణ-మహబూబ్ నగర్



ఓటర్‌గా నమోదుకు ఈ నెల 9,10 తేదీలలో బూత్ స్థాయిలో ప్రత్యేక క్యాంప్ లు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధి కారి విజయేందిర బోయి తెలిపారు. జనవరి 1, 2025 నాటికి 18 సం.లు నిండిన ప్రతి అర్హులైన వారు ఓటర్ గా నమోదు చేసుకోవడానికి మరో అవకాశం అని, ఓటర్ జాబితా లో తమ పేరు ఉందో ఓటర్ చెక్ చేసుకొని,ఓటర్ గా పే రు లేకుంటే ఫారం 6 ద్వారా పోలింగ్ బూత్ లో ఉన్న బీఎల్ఓ దగ్గర నమోదు చేసుకోవాలన్నారు. పోలింగ్ బూత్ లలో నవంబర్ 9,10 తేదీల్లో బూత్ స్థాయి అధికారులు ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉంటారని కలెక్టర్ అన్నారు.అన్ని పోలింగ్ బూత్ లలో ఫారం 6,7,8,8 దరఖాస్తులు బీఎల్.ఓ.ల దగ్గర అందు బాటులో వుంటాయన్నారు. 18 సం.లు నిండిన వారు రెండు కలర్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటో లు,నివాస,వయస్సు ధృవీకరణ పత్రం తీసుకొని రావాలని అన్నారు. ఆన్‌లైన్‌లో www.nvsp.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకో వచ్చున్నారు. ఓటర్ నమోదు సమాచారం కొరకు 1950 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి సమాచారం తెలుసు కోవచ్చని ఆమె తెలిపారు.

పేదలను కడుపులో పెట్టుకుంటాం : ఎమ్మెల్యే



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

పేదలను కడుపులో పెట్టుకుంటామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 52 మంది లబ్ధిదారులకు, 16,33,500/- రూపాయల విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.ఇప్పటి వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో 150 ఆస్పత్రులు ఉన్నాయన్నారు. త్వరలో ఇంకా 100 అదనపు ఆస్పత్రులను ఆరోగ్య శ్రీ పథకం పరిధిలోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అర్హులైన వారు వినియోగించుకోవాలన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా ఎన్నో రకాల వ్యాధులకు ఉచితంగా చికిత్స, ఆపరేషన్లు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గ్రంధాలయ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ, కౌన్సిలర్లు కాజా పాషా రషీద్ ఖాన్ తిరుమల వెంకటేష్ మోసిన్, అంజద్ , హనుమంతు, జాజి మొగ్గ నరసింహులు, హన్వాడ మండల అధ్యక్షుడు వి మహేందర్, టంకర కృష్ణయ్య యాదవ్, నాయకులు రాములు యాదవ్, అజ్మత్ అలి, ఫయాజ్, మోహన్ రెడ్డి, అవేజ్ ,అనిల్ రెడ్డి, , కిషన్ నాయక్, గోపాల్, శ్రీశైలం యాదవ్ ఇమ్మడి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబురాలు ప్రారంభం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన పలు మండలాల్లో పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబురాలు గురువారం ప్రారంభమైనట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రమోద్ రెడ్డి, వెంకట స్వామి తెలిపారు. సమగ్ర శిక్ష సహకారంతో సైన్స్ సంబరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.వీటికి సహకరించిన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు జనవిజ్ఞాన వేదిక జిల్లా శాఖ కృతజ్ఞతలు తెలిపింది.పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ నెల 21న మండల స్థాయిలో సైన్స్ సంబరాలను నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు.

ఎస్జిఎఫ్ గేమ్స్‌లో కొల్లూరు విద్యార్థిని ప్రతిభ



నవతెలంగాణ-నవాబ్ పేట

నవాబుపేట మండల పరిధిలోని కొల్లూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బి.భార్గవి.స్టేట్ లెవెల్ స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ లెవెల్ ఉష్ చాంపియన్‌షిప్-2024 మహబూబాబాద్ డిస్టిక్ లో నిర్వహించారు. పోటీలలో బి.భార్గవి స్టేట్ లెవెల్ ఫైట్ లో సెకండ్ ప్లేస్ సిల్వర్ మెడల్‌గా భార్గవి సాధించింది.భార్గవిని మహబూబ్నగర్ జిల్లా ఎస్జిఎఫ్ సెక్రటరీ శారదా, హాజీమాస్టర్,బాలరాజ్ మాస్టర్,రమేష్ మాస్టర్, అభినందించారు

ఏరులై పారుతున్న 'మురుగునీరు '

- బాలానగర్ మండల కేంద్రంలోని సీసీ రోడ్డులో..
- పట్టించుకొని పాలకులు
- కాలనీవాసులకు ఇబ్బంది కలుగుతున్నది

వాస్తవమే: పంచాయతీ కార్యదర్శి



నవతెలంగాణ బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో అండర్ డ్రైనేజ్ పగిలిపోవడంతో సీసీ రోడ్డు పైన ఏరులై పారుతున్న మురుగునీరు ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసులు అండర్ డ్రైనేజ్ కడుతున్నామని పైపు పలగొట్టారు మరమ్మతులు చేయలేరు. మాజీ ఏఎంసి డైరెక్టర్ వెంకట్ నాయక్ ఎవరికి చెప్పినా పట్టించు కోవటం లేదని ఆయన అన్నారు.

కాలనీవాసులకు ఇబ్బంది కలుగుతున్నది వాస్తవమే పంచాయతీ కార్యదర్శి

బాలానగర్ మండల కేంద్రానికి చెందిన పంచాయతీ కార్యదర్శి జగన్ నాయక్ పక్కనే అండర్ డ్రైనేజీ నిర్మిస్తున్నందువలన డ్రైనేజీ పైపు పగిలిందని త్వరలో పూర్తి చేస్తామని గురువారం నవతెలంగాణతో అన్నారు. కాలనీ వాసులకు ఇబ్బంది కలుగుతున్నది వాస్తవమేనని కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన ఇలా జరుగుతుందని త్వరలో పనులు పూర్తి చేస్తానని అన్నారు.

సర్వీస్ నుంచి డీఈఓని డిస్మిస్ చేయాలి

నవ తెలంగాణ మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో గురువారం ఏసీబీకి 50వేల లంచం తీసుకుంటూ దొరికిన విద్యాశాఖ అధికారి రవీందర్ ను సస్పెండ్ అయినా అతని డిస్మి స్ చెయ్యాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ విషయంలో నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఎస్ఎఫ్ఐ. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు ప్రశాంత్, లక్ష్మణ్ మాట్లాడుతూ డీఈఓ రవీందర్ మహబూబ్ నగర్ జిల్లా కు వచ్చినప్పటి నుంచి అక్రమాలకు పాల్పడుతున్నా రన్నారు. ఎన్నిసార్లు కలెక్టర్ కార్యాలయంలో విన్నపిచ్చిన పట్టించుకోలేదన్నారు. చేస్తున్న అక్ర మాలపై ఆర్జెడి కీ కూడా ఎన్నిసార్లు సమాచారం ఇచ్చిన సరైన చర్యలు తీసుకోలేదని తెలిపారు. అధికారులు పట్టించు కోకున్న ఏసీబీ పట్టించుకుని అతనిపై కఠినచర్యలు తీసుకున్నందుకు వారికి విద్యార్థి సంఘల నుంచి అభినందనలు తెలిపారు.ఇలాంటి డీఈఓ ని సస్పెండ్ చేయడం కాదు సర్వీస్ నుంచి రిమూవ్ చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్ ఉపాధ్యక్షుడు నందు,బన్నీ,రమేష్ ఏఐఎస్ఎఫ్ నాయకులు పవన్ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

సర్వేల పేరుతో ఆందోళన

- సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ కులాల వారీగా విచారణ
- సర్వేల కోసం గ్రామాల్లోకి అధికారులు..
- ఏడాదికాలంగా మహబూబ్‌నగర్‌లో 20 సర్వేలు
- డబల్ బెడ్ రూంల విచారణ పేరుతో హడావుడి
- ఇంటింటికి స్టిక్కర్లు వేస్తున్న సమగ్ర సర్వే అధికారులు



దివిటిపల్లిలో ..(ఫైల్ ఫోటో)



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఖరీఫ్ దిగుబడి ఇంటికి వచ్చే సమయంలో ఈ సర్వే జరుగుతోంది. సమాచారం ఇవ్వడానికి ఇంటిదగ్గర ఉండాల్సింది. దీంతో వ్యవసాయ పనులు చేసుకోలేక రైతులు, వ్యవసాయ కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. ఈసర్వే దేనికోసం చేస్తున్నారో కూడా అధికారులకు తెలియడం లేదు. 6 నుండి 18 వరకు సర్వే చేసి 19 నుండి 30 డాటా ఎంట్రీ చేస్తారు. ఈసర్వే పదేళ్ల కోసారి జరిగే జనాభా సర్వే కాదు. అలాగని బీసీ కులగణన కోసం కాదు. ఏ అవసరాల కోసం ఈ సర్వే చేస్తున్నారో తెలియడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 468 గ్రామ పంచాయితీలు, నాగర్‌కర్నూల్‌లో 461 పంచాయితీలు, వనపర్తిలో 255 పంచాయితీలు, నారాయణపేట 280 పంచాయితీలు, గద్వాల 255 పంచాయితీలు ఉన్నాయి. 45 లక్షల జనాభా ఉంది. ఈ గ్రామాలలో సర్వే చేయడానికి అధికారులు ఇప్పటికే గ్రామాలలోకి వచ్చారు. ప్రతి ఇంటికి స్టిక్కర్లు అంటిస్తున్నారు.

ఆందోళనలో ప్రజలు

సర్వే పేరుతో అధికారులు ఇల్లులు తిరుగుతుంటే ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమగ్ర సమాచారం ఇస్తే.. సంక్షేమ పథకాలు వస్తాయో రావో అంటూ సందేహ పడుతున్నారు. కార్లు, బైక్‌లు, భూములు, ఉద్యోగాలు, స్థిర, చరాస్తులు ఇలా అనేక అంశాలను అడిగే అవకాశా లున్నాయి. దీంతో వాస్తవాలు చెబితే రైతు బంద్, ఇందిరమ్మ ఇల్లు,డబల్‌బెడ్‌రూములు, రేషన్ కార్డులు వంటివి తీసేస్తారే మోనని భయపడుతున్నారు. ఇప్పటికైనా సమగ్ర విచారణ అవసరంపై ప్రజలకు తెలిపి చైతన్యం చేయాలని పలువురు కోరుతున్నారు.

సర్వేల హడావుడితో ఉమ్మడి జిల్లా ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోతున్నది. . మొన్నటి వరకు డబల్‌బెడ్ రూములలో అక్రమాలు జరిగాయని నెల రోజుల పాటు దివిటిపల్లి, వీరన్నపేట, క్రిష్టియన్‌పల్లిలో విచారణ జరిగింది. ఇప్పుడు మళ్లీ సమగ్ర సర్వే పేరుతో సర్వేలు చేస్తున్నారు. దీంతో ఆయా కాలనీల్లో ప్రజలు పనులు వదలి ఇంటిదగ్గరనే ఊసురుమంటున్నారు. కూలీ పనులు చేసుకునే వారికి ఈ సర్వేలు ఇబ్బందికరంగా మారాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చేసిన సమగ్ర సర్వే తర్వాత కనీసం సమాచారం బయట పెట్టలేదు. ఇప్పుడు సామాజిక , ఆర్థిక విద్య, ఉపాది, రాజకీయ, కూలాల వారిగా సర్వే చేయడం గ్రామాల ప్రజలను ఉరకలు పరుగులు పెట్టిస్తోంది. సర్వేలు చేయడం ఎవరికీ అభ్యంతరం లేదు కాని కూలీ పనులు చేసుకునే వారికి రోజుల తరబడి సర్వేలు చేస్తే... తిండికి తిప్పలు పడే పరిస్థితులు వస్తాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సమగ్ర సర్వే బీసీ గణనపై క్లారిటీ లేదు

ఇక్కడ జరుగుతున్న సర్వేపై ఇంకా నిర్ధిష్టత లేదు. బీసీ గణన ఇందులో నుంచి తీస్తారో లేదో మాకు తెలియదు. మాకు సామాజిక కుల సర్వే చేయాలని చెప్పారు. అందుకు అనుగుణంగా మేము సర్వే చేస్తున్నాం. ఇందులో ప్రజలు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అడిగిన ప్రతి ప్రశ్నకు సమాచారం ఇచ్చి అధికారులకు సహకరించాలని కోరుతున్నాం.

వెంకటరమణ, ఎంపీడీఓ, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ జిల్లా

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను కలెక్టర్ తనిఖీ



నవతెలంగాణ- రాజాపూర్

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం నవాబ్ పేట మండలం ఇప్పటూర్ కారూర్ గ్రామంలో,రాజా పూర్ మండల కేంద్రంలో ఇండ్ల జాబితా తయారీ ఇంటికి స్టికరింగ్ వేయడం ప్రక్రి యను తనిఖీ చేశారు.ఎన్యుమరేటర్లు హౌజ్ లిస్టింగ్ ప్రక్రియలో ప్రతి ఇంటికి వెళ్లాలన్నారు. ఎన్యుమరేటర్ లు ఇంటి నెంబర్,ఇంటి యజమాని, తదితర వివరాలను అడిగి తెలుసుకొని ఇంటికి అతికించే స్టిక్కర్ పై నమోదును పరిశీలించారుజ వార్డు కోడ్,బ్లాక్ తదితర కోడ్ నెంబర్లు నమోదు చేసుకోన్న అనంతరం 9వ తేదీ నుండి మరో సారి ఇండ్లను సందర్శించి పూర్తి వివరాలను సేకరిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు సంబంధించి ఎన్యుమరేటర్ తో ఉన్న స్టిక్కర్, మ్యాప్,ఐడికార్డు, ఇతర ఫారంలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె సర్వేకు సంబంధించి పారాలను, వాటిని పూరిచడం,వివరాల సేకరణ తదితర అంశాలపై మరో సారి ఎన్యుమరేటర్లకు స్పష్టంగా తెలియ చేశారు. రాజాపూర్ మండల కేంద్రం లో జిల్లా కలెక్టర్ ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మండల ప్రత్యేక అధికారి,బీసీసంక్షేమ శాఖ అధికారిణి ఇందిర తదితరులు పాల్గొన్నారు.



నవాబ్‌పేట : నవాబ్‌పేట మండల పరిధిలోని కారూర్ ఇప్పటూర్ గ్రామాలలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక రాజకీయ కులసర్వే పకడ్బందీగా నిర్వహించాలని, ఏలాంటి తప్పు ఒప్పులు లేకుండా చూడాలని ఎప్పటికప్పుడు పర్యావరణ ఉండాలని తహశీల్దార్ శ్రీనివాసులుకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ సూపర్వైజర్ కిరణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి కల్పన తదితరులు ఉన్నారు.

కరాటే పోటీలలో విద్యార్థుల విజయకేతనం



నవతెలంగాణ -మహబూబ్ నగర్

హైదరాబాద్ నగరంలో జరిగిన రాష్ట్రస్థాయి ఇంటర్ కళాశాల కరాటే పోటీలలో జిల్లా కేంద్రానికి చెందిన కింగ్ షాట్ ఓపెన్ కరెక్టే విద్యార్థులు విజయకేతనం ఎగరవేసినట్లు క్లబ్ ఫౌండర్ జాంగిర్ పాషాద్రి తెలిపారు. గురువారం ఆ విద్యార్థులను వారు అభినందించారు. ఇటీవల జరిగిన ఇంటర్ కళాశాల స్థాయిలలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలు హైదరాబాద్ మహా నగరంలోని ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ శాఖ ఆధ్వర్యంలో లార్డ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ పోటీలు నిర్వహించినట్లు వారు వెల్లడి ంచారు.ఈ పోటీలకు మన జిల్లాకు చెందిన కింగ్ షతోఖాన్ కరాటే ఇండియా కి చెందిన విద్యార్థులు పాల్గొని బంగారు పతకం సాధించారని అదేవిధంగా ఈ విద్యార్థి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ప్రాతినిధ్యం వహించారని తెలిపారు.వీరు ఇండివిజల్ కథస్ విభాగంలో. ఉజేఫ్ షరీఫ్ బంగారు పతకం, మొహమ్మద్ హర్ష జమీల్ వెండి పతకం సాధించారు. కుమ్మితే మైనస్ 84 కేజీల విభాగంలో ఉజేఫ్ షరీఫ్ బంగారు పతకాలు సాధించారని తెలిపారు. ఈ విద్యార్థులను మహబూబ్‌నగర్ మైనారిటీ గురుకుల ఆర్ఎల్ సి ఖాజా బాపుద్దీన్ శాలువల పూలమాలతో ఘనంగా సత్కరించారు. వీరితో పాటు శిక్షణ ఇచ్చినటువంటి మాస్టర్ మొహమ్మద్ జహంగీర్ పాషా ఖాద్రి ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా మాస్టర్ జాంగిర్ పా షా ఖాద్రి ప్రత్యేకంగా అభినందిస్తూ ఇలాంటి మంచి శిక్షకుడు మహబూబ్‌నగర్లో ఉండాలని చాలా గొప్పదని, ప్రతి విద్యార్థినిలు వీరి దగ్గర శిక్షణ తీసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

గ్రామీణాభివృద్ధి పథకాలు అమలుపై జాతీయ మానిటరింగ్ సభ్యుల పరిశీలన

నవతెలంగాణ -నవాబ్ పేట


మండల పరిధిలోని తీగలపల్లి కేశవరావుపల్లి తిమ్మాయపల్లి గ్రామాలలో జాతీయ మానిటరింగ్ సభ్యులు ప్రొఫెసర్ ముత్తుకుమార్ ప్రొఫెసర్ దేవాస్ లు గ్రామ అభివృద్ధి సంక్షేమ పథకాల వినియోగంపై గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కూలీల వేతనాలు రైతులకు వ్యవసాయ సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.పశువుల షెడ్లు , బావుల్లో పూడికతీత, భూమి లెవలింగ్ తదితర సంబంధించిన పనులపై పరిశీలించారు.మహిళా సంఘాల కమిటీల ఆర్థిక లావాదేవీలు రుణాల సంబంధించిన సమస్యలపై పొదుపు ఖాతాల రుణ ఖాతాలకు సంబంధించిన వివరాలను తెలుసుకొని వారి ఆర్థిక అభివృద్ధిని తెలుసుకొని సంఘాల బలోపేతం ఐక్యత గురించి తెలుసుకున్నారు. పంచాయతీరాజ్ శాఖ సంబంధించిన గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్య మౌలిక వసతుల కల్పన వన నర్సరీలు సంబంధించిన పనులను పరిశీలించారు. గ్రామంలో ఉన్న ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు గ్రామ ప్రజలు ఉపాధి హామీ కూలీలలో భాగంగా 300 రూపాయలు సరిపోవని రోజువారి కూలీ 500లకు పెంచాలని జాతీయ మానిటరింగ్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో వెంకట్రెడ్డి ఎంపీడీవో జయరాం నాయక్ అడిషనల్ డీఆర్డీఓ ముసాయిదా అడిషనల్ ఏపిడి శ్రీపాద్ పంచాయతీరాజ్ డీఈ వెంకటేశ్వర్ రెడ్డి అసిస్టెంట్ ఇంజనీర్ కురు మూర్తి ఎంపీఓ బద్రునాయక్ ఏపిఎం జీవరత్నం ఏపీవో జ్యోతి పంచా యతీ కార్యదర్శి నరేందర్ ఈసీ నర్సింహ చారి క్షేత్ర సహాయకులు విక్రమ్ జైపాల్ రెడ్డి శివ మండల మహిళా అధ్యక్షురాలు బాలమణి ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు ఉన్నారు.



పట్టణీకరణ పేరుతో పారిశ్రామిక వర్గం చేతుల్లోకి

సాగు భూములు

- పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలి
- నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలి
- పరిశ్రమల్లో స్థానికులకే ఉపాధి కల్పించాలి
- జిల్లా మహాసభల అనంతరం ఉద్యమాలు తీవ్రతరం చేస్తాం : సీపీఐ(ఎం) మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి, ఎ.రాములు



జిల్లా[illegible] పేరుతో [illegible] కు [illegible] చేయడం [illegible] సాగు [illegible] దీన్ని [illegible] దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలో తెచ్చుకుంటే వీరు సైతం ప్రజా అనుకూల కార్యక్రమాలు చేయడం లేదు. పాలమూరు రంగారెడ్డి పనులు పూర్తి చేయడానికి గత పాలకులు కేటాయించిన నిధులు సరిపోక పోవడంతో ప్రాజెక్టు పనులు ఆగిపోయాయి. ఈ ప్రభుత్వమైనా పనులు పూర్తి చేసి సాగు భూములకు నీరవ్వాలి.నిర్వాసితులకు 2013 జీఓ ప్రకారం పరిహారం చెల్లించాలి. ఆవాసాలు నిర్మించి ఇవ్వాలి.జిల్లాలో నెలకొన్న సమస్యలపై పోరాటాలు తీవ్ర తరం చేస్తామని సీపీఐ(ఎం)మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి ఎ. రాములు పేర్కొన్నారు. మహాసభల సందర్భంగా నవతెలంగాణతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నవతెలంగాణ : గత జిల్లా మహాసభల తర్వాత మీరు చేసిన పోరాటాలు ఏమిటి ?

జిల్లా కార్యదర్శి : గత జిల్లా మహాసభల తర్వాత సీపీఐ(ఎం) మహబూబ్‌నగర్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించాం.చేసిన ఉద్యమాలకు కార్యకర్తలు ప్రజలు సంపూర్ణ సహకారం అందించారు. వారికి కృతజ్ఞతలు చెబుతున్నాను. ముఖ్యంగా మహబూబ్‌నగర్ డబల్‌బెడ్ రూముల విషయంలో చేసిన పోరాటాల వల్ల అర్హులైనా అనేక మందికి సొంతింటి కల నెరవేరింది. చౌదర్‌పల్లి మాచన్‌పల్లి,వెంకటాపూర్,మాచన్‌పల్లి తండా వాసులకు దశల వారిగా పోరాటాలు చేసి ఇండ్లు ఇప్పించాం.ఇంకా ఫించను, రేషన్‌కార్డులు ఇండ్ల స్థలాలు, భూ సమస్యలపై పోరాటాలు చేశాం.

నవతెలంగాణ : కార్మికుల కోసం మీరు చేసిన పోరాటాలు ఏమిటి ?

జిల్లా కార్యదర్శి : పంచాయితీ కార్మికుల వేతానాల కోసం చేసిన పోరాటాలకు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు ఇచ్చింది. దీంతో 12 నెలల వేతనాలు ఉద్యమాల ఫలితంగా విడదలైయ్యాయి. 8వందల మంది గ్రామ పంచాయితీ కార్మికులకు ఐడెంటీటీ కార్డులు ఉద్యమాల వల్ల వచ్చాయి.8 గంటల పనిధినాలు, ఆదివారం సెలవు, ఏడాదికి రెండు జతల బట్టలు, సబ్బు, నూనె తదితర వాటి కోసం చేసిన పోరాటాలకు సంపూర్ణమద్దతు ఇచ్చాం.దీంతో విజయాలు సాధించగలిగారు. చని పోయిన కుటుంబాలు 15 మందికిరూ. 45లక్షలు ఇప్పించగలిగారు. విద్యార్థి ఉద్యమాలకు మద్దతు పలికాం. మహబూబ్‌నగర్ పట్టణంలో ఉన్న బీసీ బాలికల కళాశాల హాస్టల్ కూలిపోవడానికి సిద్ధంగా ఉంటే 3 వందల మంది విద్యార్థి సంఘాల ఆందోళన ఫలితంగా నూతన భవనం ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు భవన సదుపాయం కల్గింది.



నవతెలంగాణ : సామాజిక ఉద్యమాల నిర్వహణ చేశారా ?

జిల్లా కార్యదర్శి : జిల్లాలో ఒక వైపు వర్గ పోరాటాలు చేస్తూనే సామాజిక పోరాటాలు సైతం జమిలిగా నడిపిస్తున్నాం. దళిత వాడలకు ఉచిత విద్యుత్,తాగునీరు డ్రైనేజీ, సీసీరోడ్లు వంటి సమస్యల పరిష్కారం కోసం సామాజిక సంఘం చేసిన పోరాటాలకు మద్దతు పలికాం.మహబూబ్‌నగర్ టౌన్, హన్వాడ, గండీడ్, మూసాపేట, అడ్డాకుల, జడ్చర్ల, అహ్మదాబాద్‌లలో సర్వే చేశారు. 101 యూనిట్ల విద్యుత్ ఉచితంగా సరఫరా చేయాలని దశల వారిగా ఆందోళన చేశారు. ఫలితంగా 30 వేల మంది దళితులకు లబ్ధి చేకూరింది.

నవతెలంగాణ : వ్యవసాయ రంగంలోని సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారా ?

కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన పోరాటాలకు సీపీఎం సంపూర్ణ సంఘీభావం తెలిపింది. ఎమ్మార్వో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు చేశారు. సంఘ పోరాట ఫలితంగా క్వారీ లీజు రద్దయ్యింది. హన్వాడ మండలం తిరుమలగిరి గ్రామాలల్లో శంకర చెరువు నీళ్ల సన్నచిన్న కారు రైతుల పోలాలకు విడవకుండా అడ్డుకున్న అక్రమాలకు నిరసనగా 100 మందితో ఎంఆర్ఓ కార్యాలయం ముందు సీపీఐ(ఎం), తెలంగాణ రైతు సంఘంతో కలిసి ఆందోళన చేశాం. దీంతో అధికారులు వచ్చి నీళ్ల విడిపించారు. ఇలా రైతుల కోసం అనేక ఉద్యమాలు చేశాం. ఫలితాలు సాధించాం.

నవతెలంగాణ : మునుముందు ఎటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ?

జిల్లా కార్యదర్శి : మునుముందు మరింత రెట్టింపుతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం. విద్యా రంగం,వ్యవసాయం,కార్మిక,మహిళ,వృత్తిదారులు,సామజిక రంగాలపై దృష్టి పెడతాం. బాలనగర్, రాజాపూర్, జడ్చర్ల సెజ్, భూత్పూర్, అడ్డాకులలో ఉండే పారిశ్రామిక ప్రాంతాలలో నెల కొన్న సమస్యల పరిష్కారం కోసం దృష్టి పెడతాం.. ముఖ్యంగా దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా లౌకిక ప్రజాస్వామిక వామపక్ష స్వతంత్ర్య శక్తులను ఏకం చేయాల్సిన అవసరముంది.

నవతెలంగాణ : పెరుగుతున్న ధరలపై మీరు ఎలా స్పందిస్తారు ?

జిల్లా కార్యాదర్శి : కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ధరల పెరుగుదలపై వ్యాపార వార్గలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయి. నిత్యవసర ధరలు పేదలు కొని తినలేని స్థితి ఏర్పడింది. మహాసభల అనంతరం ఈసమస్యపై దశల వారిగా పోరాటాలు నిర్వహిస్తాం.

నవతెలంగాణ : మీరు ప్రజలకు ఇస్తున్న పిలుపు ఏమిటి ?

జిల్లా కార్యదర్శి : దేశ రాష్ట్ర రాజకీయాలను ప్రజలు విద్యార్థులు, మేధావులు, లైకిక శక్తులు నిశితంగా పరిశీలన చేయాలి. మతోన్మాదం పెరిగిపోతున్న తరుణంలో లౌకిక వాదాన్ని ముందుకు తీసుకురావాలి. ప్రయివేటీకరణ పెరిగిపోతున్న తరుణంలో ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. వామపక్ష ప్రజాతంత్ర శక్తులకు సంపూర్ణ మద్దుతు ప్రకటించాలి.

ప్రతి ఒక్కరూ కుల గణనకు సహకరించాలి

- కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సర్వేలో పాల్గొనాలి
- వనపర్తి నియోజకవర్గాన్ని రోల్‌మోడల్‌గా నిలపాలి
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించి పూర్తిస్థాయిలో కుటుంబ వివరాలను నమోదు చేయించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామాల్లో అధికారులు చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విధిగా పాల్గొని ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో నమోదయ్యేలా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. వలసలు వెళ్లిన వారి కుటుంబ వివరాలను, డోర్ లాక్ చేయబడి ఉన్న కుటుంబ వివరాలను సైతం నమోదు చేయించాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన జరిగే ఈ సర్వేలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేకంగా పాల్గొని తెలంగాణ రాష్ట్రంలోనే వనపర్తి నియోజకవర్గాన్ని రోల్ మోడల్ నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

సివిల్ సప్లయ్ జిల్లా అధికారి ఇర్ఫాన్ రిలీవ్



నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా సివిల్ సప్లయ్ అధికారి ఇర్ఫాన్‌ను రిలీవ్ చేస్తూ కలెక్టర్ ఆదర్శ్ సురభి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 30న ఇక్కడ నుండి బదిలీ అయిన ఇర్ఫాన్ ప్రభుత్వ ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ రిలీవ్ కాకుండా నిబం ధనలకు విరుద్ధంగా ఇక్కడే కొనసాగుతుండటంతో బీసీ పొలి టికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ బుధవారం వనప ర్తిలో ప్రెస్ మీట్ పెట్టి అవినీతి అధికారి ఇర్ఫాన్‌ను వెంటనే రిలీవ్ చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించడంతో స్పందించిన కలెక్టర్ అతనిని వెంటనే రిలీవ్ చేశారు.

వనపర్తి నుంచి అమరచింతకు బస్సు సౌకర్యం కల్పించండి

- వనపర్తి డిపో మేనేజర్‌కు సీపీఎం నాయకుల వినతి

నవతెలంగాణ-ఆత్మకూర్



వనపర్తి డీఎంకు వినతి పత్రం ఇస్తున్న సీపీఎం జిల్లా నాయకులు

వనపర్తి జిల్లా కేంద్రం నుంచి నేరుగా అమరచింతకు బస్సులు నడ పాలంటూ గురువారం సీపీఎం నాయకులు వనపర్తి డిపో మేనేజర్ వేణు గోపాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్, అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్, సీపీఎం జిల్లా నాయకుడు గోపి, డీ.బాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నుంచి నేరుగా వనపర్తి జిల్లా కేంద్రానికి ప్రతి గంటకు ఒక బస్సు ఉన్నా అమరచింత మున్సిపాలిటీ కేంద్రం నుంచి వనపర్తికి నేరుగా బస్సులు లేకపోవడం వల్ల వివిధ పనులపై జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రజలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున ఆర్టీసీ అధికారులు స్పందించి అమరచింతకు నేరుగా బస్సు నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

- 10న భారీ ర్యాలీ, బహిరంగ సభ
- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ మార్క్సిస్ట్ వనపర్తి జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ. జబ్బార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహాసభల నేపథ్యంలో ఈ నెల 10వ తేదీన పీపనగండ్ల మండల కేంద్రంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ర్యాలీ, బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలని ఆయన కోరారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభలను విజయవంతం చేయడానికి జిల్లా పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, సానుభూతిపరుల, వందలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రూ.2 లక్షల ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-వీపనగండ్ల



ఎల్‌ఓసీ అందుకుంటున్న లబ్ధిదారుడి కుటుంబ సభ్యుడు

మండల కేంద్రానికి చెందిన మీసాల వీరస్వామి అనారోగ్యానికి గురై హైదరాబాదులో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మెరుగైన చికిత్స కోసం కాంగ్రెస్ పార్టీ కొల్లాపూర్ యువనాయకుడు జూపల్లి అరుణ్ ప్రభుత్వం నుంచి రూ.2 లక్షల ఎల్‌ఓ సీ మంజూరు చేయించారు. రాష్ట్ర ఎక్సైజ్, పర్యా టకశాఖ మం త్రి జూపల్లి కృష్ణారావు కార్యాలయంలో గురువారం లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు ఎల్‌ఓసీ అందజేశారు.

సమన్వయంతో కుటుంబ సర్వే పూర్తి చేయాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-వనపర్తి

అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుంటూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని 31వ వార్డు కేడీఆర్‌నగర్‌లో పర్యటించిన కలెక్టర్, ఎన్యుమరేటర్లు సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్రమైన వివరాలతో ఎలాంటి తప్పులు లేకుండా సర్వే చేయాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. స్టిక్కర్లు, ఇళ్ల జాబితాలో నంబర్లు సరిగా వేయాలని చెప్పారు. అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుంటూ సర్వే ప్రక్రియను కొనసాగించాలన్నారు. ప్రజలు కూడా సర్వే కోసం వచ్చే సిబ్బందికి సహకరించాలన్నారు.

షాపింగ్ మాల్స్‌కు పార్కింగ్ తప్పనిసరి

జిల్లా కేంద్రంలోని షాపింగ్ మాల్స్ లో పార్కింగ్ సౌకర్యం తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఆ దిశగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్‌లు కూడా తనిఖీ చేయాలని లేని పక్షంలో నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, మునిసిపల్ ఛైర్మన్ పుట్టపాకుల మహేష్, ఎన్యుమరేటర్లు, సర్వే సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

ప్రతి ఇంటికి స్టిక్కర్ అతికించాలి

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా శుక్రవారం సాయంత్రం లోపు ప్రతి ఇంటికి స్టిక్కర్ అతికించడం పూర్తి కావాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జిల్లాలో జరుగుచున్న సమగ్ర కుటుంబ సర్వేపై గురు వారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్లో ప్రత్యేకాధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం లోపు కుటుంబాల గుర్తింపు పూర్తి చేసి ప్రతి ఇంటిపై స్టికర్ అతికించాలని ఆదేశించారు. సుపర్వైజర్లు ఇన్యుమరేటర్ బ్లాక్‌లను పరిశీలించి ఏమైనా మిగిలి పోయిన ఇండ్లు లేదా పొరపాట్లు ఉంటే ఎన్యుమరేటట్లకు సూచనలు చేయాలని ఆదేశించారు. ఈ నెల 9 నుంచి కుటుంబ సర్వే ప్రారంభించాలని కొన్ని సవరణల అనంతరం సర్వే ఫారాలు వచ్చాయని వాటిని ఒకటికి రెండు సార్లు చదివి అవగాహన చేసుకొని సర్వే చేపట్టాలని సూచించారు. ఎలాంటి తప్పులు చేయొద్దని సర్వే గురించి శుక్రవారం సాయంత్రం గ్రామాల్లో టాం టామ్ వేయించాలని ఆదేశించారు. అదేవిధంగా 9వ తేది సాయంత్రం నుంచి సర్వే రిపోర్టులు ఆన్ లైన్ చేయాల్సి ఉ న్నందున అవసరమైన కంప్యూటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్, ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఓలు పాల్గొన్నారు.



సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ సురభి

ఐక్యతతో సంత స్థలాన్ని సాధించుకుందాం

- సంత స్థల పరిరక్షణ సమితి
- భవిష్యత్ కార్యాచరణ ప్రకటన

నవతెలంగాణ-పెబ్బేరు



భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తున్న సంత స్థల పరిరక్షణ సమితి సభ్యులు

పెబ్బేరు సంత స్థల సాధన కోసం పార్టీలకతీతంగా ఏకమవుదామని సంత పరిరక్షణ సమితి పిలుపు నిచ్చారు. గురువారం పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని సంత స్థలంలో పరిరక్షణ సమితి సభ్యులు గోల్డ్ బాలస్వామి, కొంతం దయాకర్ రెడ్డి, గోనెల సహదేవుడు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ప్రతి శనివారం తెలంగాణ రాష్ట్రంలోనే పేరుగాంచిన పెబ్బేరు సంత వల్ల వేల కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయన్నారు. మున్సిపాలిటీకి ఆదాయ వనరుయైన సంతను దక్కించుకోవాలని సమావేశంలో తీర్మానించారు. పెబ్బేరు సంతస్థలంపై కొంతమంది కావాలని లేని పోని ఆరోపణలు చేస్తూ అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాల లోపం వల్లే ఈ అనర్థం జరిగిందని పలువురు ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి 12 ఎకరాల స్థలాన్ని కేటాయించగా 16 ఎకరాలు కావాలని కోరినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ప్రస్తుతం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వల్లే సంత స్థల సమస్య పరిష్కారం అవుతుందని కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. వేణుగోపాలస్వామి ఆలయం ధూపదీప నైవేద్యాలు కింద ఈ స్థలాన్ని పూజారులకు దేవాదాయ శాఖ కేటాయించిందన్నారు. ప్రస్తుతం నడిబొడ్డులో సంత సాగడం వల్ల ఈ స్థలానికి డిమాండ్ పెరిగిందని అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పరిరక్షణ సమితి కార్యచరణ ద్వారా సర్వే నెంబర్లను క్రుడికరిస్తూ వనపర్తికి పాదయాత్ర చేసి జిల్లా ఉన్నతాధికారులకు నివేదించాలని తీర్మానించారు. అదేవిధంగా పెబ్బేర్‌లో వంట వార్పు ఏర్పాటు చేసి దీక్ష చేపట్టాలన్నారు. హైదరాబాదులో ప్రజాభవన్‌లో ఈ జిల్లా వాసి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డికి సమస్యను వివరించాలన్నారు. పెబ్బేరు సంత స్థలం సాధించేవరకు కార్యక్రమాలను చేపట్టాలని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కుల, మత, వ్యాపార, రాజకీయాలకతీతంగా సమిష్టిగా పోరాటం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్దన్ రెడ్డి, నాయకులు కిషోర్, రాములు యాదవ్, జగదీశ్వర్‌రెడ్డి, రంజిత్ కుమార్, సాయిరెడ్డి రామచంద్రారెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, సంతోష్ సాయిలు, బలరాం నాయుడు, రాముడు షబ్బీర్, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన వివిధ పార్టీల నాయకులు, వ్యాపారులు

ప్రతినెల 565 మందికి వేతనాలు చెల్లింపు

- సబ్ ట్రెజరీ అధికారి జగన్

ఇంటర్వ్యూ

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూరు సబ్ ట్రెజరీ కార్యాలయం నుంచి ప్రతినెల 565 మంది ఉద్యోగులకు వేతనాలు చెల్లింపులు కొనసాగుతున్నాయని కార్యాలయ అధికారి జగన్ తెలిపారు. గురువారం ఆయన నవ తెలంగాణకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

నవతెలంగాణ: ప్రతినెల ఎంత మంది పెన్షన్ పొందుతున్నారు.?

అధికారి: ప్రతినెల 427 మంది పెన్షన్ పొందుతున్నారు.

నవ: పెన్షనర్లకు ఎంత మొత్తంలో చెల్లింపులు కొనసాగుతున్నాయి.?

అధికారి: దాదాపు1కోటి 75 లక్షలు చెల్లింపులు కొనసాగుతున్నాయి.

నవ: ప్రతినెల ఎంత మంది ఉద్యోగులు వేతనం పొందుతున్నారు..?

అధికారి: ప్రతినెల 565 మంది వేతనాలు పొందుతున్నారు.

నవ: ఎంత మొత్తంలో వేతనాలు చెల్లిస్తున్నారు..?

అధికారి: దాదాపు 3.28 కోట్ల వేతనాలు ట్రెజరీ ద్వారా చెల్లిస్తున్నాం.

నవ: ఉద్యోగులకు ప్రతి నెల వేతనాలు ఎప్పుడు చెల్లిస్తారు..?

అధికారి: ప్రతినెల 3 నుండి 12 మరియు 20 నుంచి 25వ తేదీల్లో వేతనాలు చేస్తాం.

నవ: ఇంటి పన్నులు, ఇతర చెల్లింపులు ఎప్పుడు స్వీకరిస్తారు..?

అధికారి: ప్రతినెల కార్యాలయ పని దినాల్లో స్వీకరిస్తాం.

పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్



వీపనగండ్లలో పరీక్ష నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గురువారం పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఆయా పాఠశాలలోని 8, 9 ,10 తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భానుప్రకాష్‌కుమార్, మంజులాదేవి, శ్రీనివాసులు, నరసింహ, రాజవర్ధన్‌చారి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఆనంద్ రెడ్డి, బలరాం, జితేందర్, సీఆర్పీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే జీఎంఆర్



విద్యార్థిని ఆలియాను అభినందిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

నవతెలంగాణ-మదనాపురం

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరి మదనాపురం మండలం దుప్పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఆలియాను బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే జీ. మధుసూదన్‌రెడ్డి అభినందించినట్లు భారతి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ ఎండీ ఖాజా మైనద్దిన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలియా ఇటీవల జరిగిన మండల , వనపర్తి డివిజన్, పెబ్బేరులో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని బెస్ట్ రైడర్‌గా నిలిచిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, కరస్పాండెంట్ ఖాజా మైనద్దిన్ తదితరులు అభినందించారు.

బాధిత కుంటుబానికి నేతల పరామర్శ

నవతెలంగాణ -మదనపురం

మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బోయ చెన్నప్ప భార్య బోయ లక్ష్మి అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఉప్పరి వెంకటన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పావని కిష్టారెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, నాగరాజుగౌడ్, కిరణ్ తదితరులు ఉన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గౌని ప్రమోదిని రెడ్డి
- కొనుగోలు కేంద్రాల ప్రారంభం

నవతెలంగాణ-పెబ్బేరు

రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గౌని ప్రమోదిని రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశానుసారం మండలంలోని కంచిరావుపల్లి, గుమ్మడం, గుమ్మడం తండా, పాతపల్లి, చెలిమిళ్ల, రాంపురం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. సన్నరకం వరి ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ చెల్లిస్తుందన్నారు. రైతులు దళారులను నమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

రైతులకు ప్రభుత్వం అండ

మదనపురం: రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్ అన్నారు. మదనపురం మండలంలోని అజ్జకోలు గ్రామంలో గురువారం ఆయన ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు ఖాతాల్లో పడతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల సంక్షే మానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని ,సన్న వడ్లకు 500 అదనపు బోనస్ అందించనుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగ కుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మాలని, దళారులకు విక్రయించొద్దన్నారు. గతంలో పంటను కల్లాల్లో పెట్టుకుని కొనుగోలు కేంద్రాల కోసం ఎదురుచూసే వారని, తమ ప్రభుత్వం 15 రోజుల ముందుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. కార్య క్రమంలో తహసీల్దార్ అబ్రహం లింకన్, ఏపీఎం కృష్ణవేణి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాగితాల తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ, నాయకులు కృష్ణ వర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ వాకిట బ్రహ్మమ్మ సత్యం, వెంకట్ నారాయణ, నాగన్న యాదవ్, సాయి బాబా, రాములు గౌడ్, మహదేవన్ గౌడ్, అంజద్ అలీ, డైరెక్టర్ కుర్వ నరసింహులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిలో..

వనపర్తి: వరి కొనుగోలు కేంద్రాలను మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి ఆదేశం మేరకు వనపర్తి మండల పరిధిలోని నాచహళ్లి, సవాయిగూడెం, క్రిష్ణగిరి, పెద్దగూడెం, చిన్న గుంటపల్లి గ్రామాలకు చెందిన రైతుల వడ్లు కొనేందుకు కొనుగోలు కేంద్రాలను మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గింజ కొంటా మని అన్నారు. రైతులకు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తా మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సురేష్, శారదమ్మ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవికిరణ్, డీఆర్‌డీప డీ పీఎల్ అరుణమ్మ, ఐకెపిఎం వెంకటేష్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరు మండలంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్



మదనపురంలో..



వనపర్తిలో..

వాటర్ మెన్ సుబ్బయ్యను ఆదుకోవాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న



నవతెలంగాణ-కందనూలు

వాటర్‌మెన్ సుబ్బయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం యాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వాటర్‌మెన్ సుబ్బయ్యకు లైన్‌మెన్ నిర్లక్ష్యం కారణంగానే కరెంట్ షాక్‌కు గురయ్యాడన్నారు. గ్రామంలో చాలా రోజుల నుంచి కరెంట్ సరిగ్గా ఉండడంలేదని, షార్ట్ సర్క్యూట్ వస్తుందని లైన్‌మెన్ ప్రకాష్ గౌడ్‌కు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదన్నారు. గ్రామ పంచాయతీ వాటర్‌మెన్‌ను కరెంట్ షాక్‌కు గురికావడంతో నాగర్‌కర్నూల్ గాయత్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడన్నారు. చికిత్స పొందుతున్న సుబ్బయ్యకు కరెంట్ అధికారులే బాధ్యత వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏదైనా కరెంటు సమస్య వస్తే రైతులకు రైతులు ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తడని, దీనిపై జిల్లా కరెంటు అధికారులు జోక్యం చేసుకొని లైన్‌మెన్ ప్రకాష్ గౌడ్‌ను సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాములు, కృష్ణయ్య చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వేధింపులకు గురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయండి

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని వెలుగొండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ-టీం ఫోక్సో చట్టం గురుంచి అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి షీ-టీం హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలలు వేధింపులకు గురైతే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. షీ-టీంని సంప్రదించి ఫిర్యాదు చేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ప్రత్యేకంగా ప్రధాన కూడలిలో చౌరస్తాలలో మండల జిల్లా కేంద్రాలలో షీ-టీం పనిచేస్తుందని బాధితులు 100 లేదా 8712657676 నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలపాలని కోరారు. భరోసా కేంద్రం కో-ఆడినేటర్ శ్రీలత భరోసా యొక్క సేవలు ఫోక్సో చట్టం గురుంచి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ రామచంద్రయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, భరోసా టీం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

చిన్నికృష్ణకు డాక్టరేట్



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

మండల పరిధిలోని సోమశిల గ్రామానికి చెందిన జి.చిన్నికృష్ణకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ని ప్రకటించింది. వివరాల్లోకి వెళితే కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లో 'ఇంపాక్ట్ ఆఫ్ నాన్ పర్ఫార్మింగ్ అసిస్ట్స్ ఆన్ ఇండియన్ బ్యాంకింగ్ సెక్టార్ - అ కంపరాటివ్ అనాలసిస్ ఆఫ్ సెలెక్ట్ పబ్లిక్ అండ్ ప్రైవేట్ సెక్టార్ బ్యాంక్స్' అనే అంశంపై ప్రొఫెసర్ డాక్టర్ జి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ పట్టాను ప్రకటించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా సాధించిన డా.చిన్ని కృష్ణను గ్రామ ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

కల్యాణ లక్ష్మీ చెక్కు అందజేత

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డ్ చౌటబెట్ల గ్రామానికి చెందిన ఉప్పరి భార్గవికి మంజూరైన కల్యాణ లక్ష్మీ చెక్కును గురువారం కాంగ్రెస్ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులున్నారు.

చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ విజయవంతం

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక కొల్లాపూర్ డివిజన్ కార్యదర్శి రమణ మాట్లాడుతూ సైన్స్ పట్ల ఆసక్తి ఉంటే సృజనాత్మకత పెరిగి శాస్త్రవేత్తలుగా ఎదుగుతారనీ, అందుకు ఇలాంటి సైన్స్ టాలెంట్ టెస్టులు బాటలు వేస్తాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రాజు, విద్యార్థులున్నారు.

కులగణన సమగ్ర సర్వేను వికలాంగులు వినియోగించుకోవాలి

- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు

నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సమగ్ర కులగణన సర్వే వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం ఈనెల 6 నుండి మూడు వారలపాటు చేపడుతున్న కులగణన సర్వేలో వికలాంగుల కొరకు 13వ నెంబరు కేటాయించారని ఈ కాలంలో ఉన్న 21 రకాల వికలాంగులను గుర్తిస్తారని పేర్కొన్నారు. అధికారులు చేపడుతున్న ఈ సర్వేలో వికలాంగులు స్వచ్ఛందంగా పాల్గొని కాలం 13లో ఉన్న అన్ని రకాల ప్రశ్నలకు సమాధానాలు సమర్పించేందుకు ఆధార్ కార్డు సదరన్ సర్టిఫికేట్ నెంబరు వికలాత్వం కేటగిరి నమోదు చేయించుకోవాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న సర్వేలో సమగ్ర వివరాలు వికలాంగులు పొందుపరిస్తే భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అధికారులు వికలాంగులకు సహకరించి సమగ్ర సర్వేలో తమ పూర్తి వివరాలు సేకరించాలని కోరారు.

ఖో-ఖోలో రాష్ట్రస్థాయికి ధరణి ఎంపిక

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ ఆటల పోటీలో అండర్-17 బాలికల ఖో-ఖోలో నాగర్‌కర్నూల్ జిల్లా మొదటి స్థానం వచ్చింది. అయితే కొల్లాపూర్ పట్టణంలో గల జడ్పీహెచ్ బాలికల పాఠశాల నుంచి రాష్ట్రస్థాయికి ధరణి ఎంపికయ్యింది. ఇందుకు గాను ప్రధానోపాధ్యాయు రాలు వనజ, ఫిజికల్ డైరెక్టర్ వెంకటయ్య, పీఈటీ సుప్రియ ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల నిరుపేద కుటుంబాలకు రాచాలపల్లి అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు అండగా నిలుస్తున్నారని సంఘ సభ్యులు అన్నారు. గురువారం మండల పరిధిలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి రాములు(50) రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ సహాయంగా రూ.20,300 ఆర్థిక సాయాన్ని వారి కుమారుడు ఉప్పరి శ్రీనుకు అందజేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామ ప్రజలున్నారు.

బస్సులు ఆపాలని ఆర్టీసీ డీఎంకు వినతి



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల కేంద్రంలో గల రామాపురం సమీపంలో ఉన్న 100 పడకల ఆస్పత్రి ముందు ఆర్టీసీ బస్సులు ఆపాలని కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆర్టీసీ డీఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బత్తిని రాజు మాట్లాడుతూ రామాపురం 100 పడకల ఆస్పత్రికి నియోజకవర్గం నుంచి దాదా పని మండలాల నుంచి గర్భిణీలు చంటి పిల్లల తల్లులు వచ్చే క్రమంలో ఆస్పత్రి ముందు ఇక్కడ బస్సులు ఆపకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతూ ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తుడంతో ప్రైవేట్ వాహనాల వారు అందినకాడికి డబ్బులు దండుకుంటున్నారన్నారు. కాబట్టి ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే పేద ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఆర్టీసీ బస్సులు ఆస్పత్రి ముందు ఆపాలని ఆర్టీసీ డీఎంను కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీస్ కొల్లాపూర్ మండల ఉపాధ్యక్షులు సంజీవ్, నాయకులు కార్తీక్, సాయి, రైతు సంఘం మండల కార్యదర్శి బాలపీరు తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా ఇంటింటి సర్వే నిర్వహించాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లాలో పక్కాగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి ఆయా నివాస ప్రాంతాలలో ఇళ్ల జాబితాల రూపకల్పన



ప్రక్రియకి సంబంధించి కలెక్టర్ క్షేత్రస్థాయి సందర్శన జరిపి ఈ ప్రక్రియను నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. తాడూరు మండలం సిర్సవాడ గ్రామంలో సమగ్ర ఇంటింటి సర్వేలో స్టిక్కర్ అంటించే ప్రక్రియను పరిశీలించారు. కొప్పునూరు పర్వతాలు ఇంటికి అతికించిన స్టిక్కర్‌ని పరిశీలించి ఎన్యుమరేటర్లను సర్వే చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఇళ్లకు సర్వేకు సంబంధించిన స్టిక్కర్లను అతికిస్తూ, వాటిపై నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించిన కలెక్టర్, అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశిత సర్వే ప్రణాళికను అనుసరిస్తూ హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎక్కడ కూడా డూప్లికేషన్ లేకుండా హౌస్ లిస్టింగ్ చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పక పాటిస్తూ జిల్లాలో సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇక్కడ ఇళ్లు ఉండి, ఇతర జిల్లాలలో నివాసముంటున్న వారు స్వచ్ఛంధంగా ఎక్కడైన ఒక చోట మాత్రమే వారి వివరాలు నమోదయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సర్వే కోసం ఎన్యుమరేషన్ బ్లాక్‌లోని ప్రతి ఇంటికి క్రమానుగత సంఖ్యను కేటాయించాలని, ఇళ్ల జాబితా పక్కాగా రూపొందితే సర్వే సమగ్రంగా చేపట్టబడుతుందన్నారు. ఎన్యుమరేటర్లకు అవసరమైనచో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని నోడల్ అధికారులకు సూచించారు. సర్వేకు సంబంధించిన ప్రొఫార్మాలను భద్రపరిచేందుకు అవసరమైన ఫైల్ ఫోల్డర్లను, బ్యాగులను ఎన్యుమరేటర్లకు అందించాలని సూచించారు. కలెక్టర్



ఇంటింటికి అతికించిన స్టిక్కర్లను పరిశీలించి, సర్వేకు సంబంధించిన ప్రొఫార్మాలను పరిశీలించి ఏ విధంగా నమోదు చేస్తున్నారని, కుటుంబ సభ్యులను ఏమేమి ప్రశ్నలు అడుగుతున్నారని, మీకు ఎన్ని ఇండ్లు కేటాయించారని సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సర్వేలో తదుపరి వివరాలను సేకరించేటప్పుడు కుటుంబయజమానులు వారి వారి ఆధార్, ఓటర్, అవసరమైన కార్డులను ఎన్యుమరేటర్లకు చూపించేలా తెలపాలన్నారు. ఈ సర్వేలో ఇంటి యజమానుల వివరాలను కలెక్టరు నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో బ్రహ్మాచారి, తహసీల్దార్ కిరణ్మయి, సింగిల్ విండో చైర్మన్, పంచాయతీ సెక్రెటరీ శ్రీకాంత్ ఉన్నారు.

యువత డ్రగ్స్‌కు బానిస కావొద్దు : డీఎస్పీ



నవతెలంగాణ-బిజినేపల్లి

యువత డ్రగ్స్‌కు బానిస కావొద్దని డీఎస్పీ శ్రీనివాస్ అన్నారు. జిల్లా యువజన, క్రీడా సర్వీస్ శాఖ(మై భారత్) సహకారంతో స్వామి వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లాలోని పాలెం వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో యువత డ్రగ్స్ వాడకం వలన కలిగే అనార్థాలు - జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి డీఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యువత సరదాల కోసం వెళ్లి డ్రగ్స్ అలవాటు చేసుకుంటే భవిష్యత్తు నాశనం అవుతుందని, డ్రగ్స్ వాడటం చట్టరీత్య నేరమన్నారు. డ్రగ్స్, మద్యపానం అలవాటు వలన అనారోగ్యలు, కుటుంబాలు ఇబ్బందులో పడుతాయని తెలిపారు. డ్రగ్స్ వాడే యువతకు పోలీస్ శాఖ వలన కౌన్సిలింగ్ ఇస్తామని కోరారు. మహనీయులు జీవిత చరిత్రలు చదవడం వలన యువత మంచి మార్గంలో నడిచే అవకాశం ఉంటుందన్నారు. అలాగే వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ పుష్పావతి మాట్లాడుతూ సేవా బృందం ఆధ్వర్యంలో యువతకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన యువత చెడు దారిన పడకుండా ఉపయోగపడుతుందన్నారు. అలాగే చదువుకునే యువత డ్రగ్స్, మద్యం వాడకం వలన మంచి భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారని, ఆలోచన విధానాన్ని మార్చుకొని కష్టపడి చదువుకోవాలని సూచించారు. అలాగే జిల్లా పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖ అధికారులు మాట్లాడుతూ డ్రగ్స్ వాడటం వలన వొచ్చే కేసులు, సెక్షన్స్ పై అవగాహన కల్పించారు. అనంతరం డ్రగ్స్ నిర్మూలనపై పోస్టర్ ఆవిష్కరణ, ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ సత్యనారాయణ, జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి కోటా నాయక్, నాగర్‌కర్నూల్ జిల్లా సీఐ కనకయ్య, బిజినపల్లి ఎస్ఐ శ్రీనివాసులు, జిల్లా ఎక్సైజ్ శాఖ ఎస్ఐ చిన్న రాములు, సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంకు కృతజ్ఞతలు

కోడేరు : సీఎం రేవంత్ రెడ్డి సదరు ఉత్సవాలపై ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని కోడేరు కాంగ్రెస్ నాయకుడు బాల్‌రాజ్ యాదవ్ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సదర్ పండుగను రాష్ట్ర పండుగ ప్రకటించడంతో యాదవ నాయకులో సంతోషం వెల్లి విరిసిందన్నారు. అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని వెలుగొండ కాలనీలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఇతని వయసు 70ఏళ్లు ఉంటాయి. ఇతను ఎవరికైనా తెలిసి నట్లయితే బిజినేపల్లి పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్సై కే.శ్రీనివాసులు తెలియజేశారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని చెన్నపురావుపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ అనా రోగ్యంతో నాలుగు రోజుల క్రితం మరణించారు. ఈ విషయాన్ని గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ తెలిపారు. ఆయన గురువారం గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి ఎల్లవేళలా తమ సహాయ సహకారాలు ఉంటాయని ఆయన ధైర్యాన్ని ఇచ్చారు. ఎంపీపీ వెంట మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, గాదరి శేఖర్, సురేష్, కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు, యువకులు కుటుంబ సభ్యులున్నారు.



పత్తికి మద్దతు ధర కోసం రైతుల ఆందోళన

- ఎస్సై హామీతో విరమణ
- కొనసాగిన పత్తి కొనుగోలు

నవతెలంగాణ - తెలకపల్లి

పత్తికి మద్దతు ధర ఇవ్వాలని కోరుతూ రైతులు గురువారం మండల పరిధిలోని చిన్న ముద్దునూరు గ్రామ సమీపంలో ఉన్న వినాయక కాటన్ మిల్లు దగ్గర ఆందోళన నిర్వహించారు. మిల్లు దగ్గర ఉదయం నుంచి పత్తిని కొనమని వేడుకుంటున్న సంబంధిత అధికారులు కనికరించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పత్తిని ట్రాక్టర్లతో రోడ్డుపై బయటయించడంతో ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై బి.నరేష్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులను సముదాయించి ఆందోళన విరమింపచేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కాటన్ మిల్లు సీసీఐ పద్ధతిలో





పత్తిని కొనమని చెప్పుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఐ సీసీఐ సీపీఓ రోషన్ దుబేతో రైతుల పత్తి కొనుగోలు చేయాలని కోరడంతో పత్తిని కొనుగోలు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అతి రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలు రాజలతకు ఘన సన్మానం



నవతెలంగాణ-కల్వకుర్తి

ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది. అందులోనూ మనం మొట్ట మొదటగా నియామకమైన స్కూలు అంటే ఇంకా పవిత్రమైనదని భావించిన మంచి మనసున్న ఉపాధ్యాయురాలు రాజలతను పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గురువారం ఘన సన్మానించారు. మొట్టమొదట 1995లో యూపీఎస్ లింగసానిపల్లి పాఠశాలలో ఎస్‌జీటీగా నియామకమై 8 సంవత్సరాలు వినూత్న రీతిలో వారి సేవలను అందించారు. బదిలిపై వెళ్లి జడ్పీహెచ్‌ఎస్ తాండ్రలో ఆంగ్ల ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా యూపీఎస్ లింగసానిపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నెహ్రూ ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థుల కోసం ఉపాధ్యాయ దంపతులైన రాజులత ఆంగ్ల ఉపాధ్యాయురాలు, వెంకటరమణ భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు ప్రత్యేకంగా ఆంగ్ల డిక్షనరీలు, ప్లేట్లు, గ్లాస్‌లను డొనేట్ చేశారు. అనంతరం రాజలత మాట్లాడుతూ ఆనాటి నుండి నేటి వరకు కూడా లింగసానిపల్లి పాఠశాల వివిధ రంగాలలో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో తన ప్రతిష్టను చాటుకుంటూ వస్తుందని, అందుకు తను చాలా సంతోషపడ్తున్నానని తెలిపారు. ఇంకా ఎలాంటి సహాయమైన తమ వంతు బాధ్యతగా పాఠశాల కోసం విద్యార్థుల కోసం ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమానికి వారి పూర్వవిద్యార్థులు వచ్చి తమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తాము కూడా తమ వంతు బాధ్యతగా పాఠశాల అభివృద్ధిలో తప్పకుండా పాలు పంచుకుంటామని చెప్పారు. ఇదే పాఠశాలలో చదువుకొని ఇదే పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్న వారి పూర్వ విద్యార్థులలో ఒకరైన అంజలి టీచర్‌ను వారు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమానికి విచ్చేసిన పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, పెద్దలు మాజీ సర్పంచ్ కిరణ్ కుమార్, పాఠశాల మాజీ చైర్మన్ బాల నాగయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు ప్రత్యేక అతిథులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు మహేష్, నయిమొద్దీన్, అంజలి, ప్రీతి, శివశంకర్, రమాదేవి, శైలజ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజిక సేవ లక్ష్యంగానే రాజకీయాల్లోకి..

- అభివృద్ధికి కేరాఫ్ పెద్దకొత్తపల్లి
- రూర్బన్‌తో ప్రతి గ్రామంలో మౌళిక వసతులు
- రాజకీయాలలో మంత్రి జూపల్లి నాకు ఆదర్శం
- భవిష్యత్ కాలమే నిర్ణయిస్తోంది
- సూర్య ప్రతాప్‌గౌడ్ మాజీ ఎంపీపీ పెద్దకొత్తపల్లి



ఎస్సీ, ఎస్టీ, బీసీలు పేదలను అభివృద్ధి చేయడమే నా లక్ష్యం. సామాజిక సేవ చేయడం కోసమే నేను రాజకీయాలకు వచ్చాను. రూర్బన్ పథకంలో భాగంగా పెద్దకొత్తపల్లి మండలంలోని ప్రతి గ్రామా న్ని అభివృద్ధి చేశాను. రూ.33 కోట్ల నిధులు ఖర్చు చేసి రోడ్లు, పాఠశాల భవనాలు, స్టేడియంలు ఇలా అనేక వసతులు కల్పించాం. రాజకీయాలలో నాకు ఆదర్శం మంత్రి జూపల్లి కృష్ణారావు. ఆయన అంటే నాకు అపారమైన గౌరవం. రాజకీయాలకు దూరంగా అయినా ఉంటాను కాని జూపల్లి కృష్ణారావును మాత్రం వీడను. ఆయన ఏది ఆజ్ఞాపించినా శిరసావహించి పనిచేస్తానని పెద్దకొత్తపల్లి మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సూర్య ప్రతాప్‌గౌడ్ అన్నారు. ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నవ : సమాజంలో నెలకొన్న అసమానతల పట్ల మీ అభిప్రాయం?

సూర్య : నేను సమాజిక న్యాయం కావాలని కోరునే వారిలో ఒకరిని. ఎస్సీ, ఎస్టీ, బీసీలలో ఉన్న అసమానతలను రూపు మాపాలని నేను రాజకీయాలలోకి వచ్చాను. ఆర్థిక, సామాజిక న్యాయం కోసం నావంతు కృషి చేస్తాను. అది ఏరూపంలోనైనా కావచ్చు. ప్రజా సేవ చేస్తున్న క్రమంలో ప్రజలు గుర్తిస్తారు. నా రాజకీయ భవిష్యత్‌ను వారే నిర్ణయిస్తారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు, బీసీలు అగ్రవర్ణ పేదలకు రాజ్యాం గ ఫలాలు అందాలన్న లక్ష్యంతో నేను పనిచేస్తున్నాను.

నవ : మీరు ఎంపీపీగా ఎన్నికయిన తర్వాత ప్రజా సేవలో మీకు సంతృప్తి ఇచ్చింది ఏ సమయంలో?

సూర్య : నేను ఎంపీపీగా గెలిచిన తర్వాత ఈ జిల్లా ప్రజలను కరోనా వ్యాధి పట్టి పీడించింది. ఉన్న వారు ఇంట్లో నుంచి బయటకు రాకపోయినా వారికి తిండి సమస్య ఉండదు. పేదలు రెక్కలు ఆడితేనే డొక్క నిండేది. కరోనా సమయంలో కూలీ పనులు కూడా దొరకని పరిస్థితి. దీంతో తిండికి లేని పేదలకు కూరగాయలు, బియ్యం, నూనె వంటి నిత్యవసర సరుకులు అందించాము. ఎంతో మంది పేదల ఆకలి బాధ తీర్చామన్న సంతృప్తి ఉంది.

నవ : అధికారికంగా ఎటువంటి పనులు నిర్వహించారు?

సూర్య : నేను ఎంపీపీగా బాధ్యతలు చేపట్టగానే అనేక సవాళ్లను ఎదురుకున్నాను. బీఆర్ఎస్ నాయకులు నాకు నిధులు ఇవ్వకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. రూర్బన్ పథకంలో పెద్దకొత్తపల్లి మండలానికి రూ.33 కోట్లు 2018లో జూపల్లి పట్టుదలతో వచ్చాయి. ఆ నిధులతో గ్రామాలలో మౌళిక వసతులు ఏర్పాటు చేశాం. రోడ్లు, వెటర్నరీ ఆస్పత్రి, వెన్నచర్లలో హెల్త్ సెంటర్, గ్రంథాలయం, బస్టాండ్, మీసేవా, మినీ స్టేడియం ఏర్పాటు చేశాం. పంచాయి తీలకు భవనాలు నిర్మించాం. అభివృద్ధి పనులను మాజీ ఎమ్మెల్యే నిలిపేసే ప్రయత్నం చేశారు. ఇక మన ఊరు - మన బడి కింద రూ.3 కోట్లు వచ్చాయి. ఎక్కడా ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కారం కోసం కృషి చేశాం.

నవ : రాజకీయ జీవితం మీకు ఎలా అనిపిస్తోంది?

సూర్య : డబ్బులు సంపాదించినంత సులభంగా రాజకీయాలో రాణించలేము. రాజకీయాలు అంటే వ్యాపారం కాదు. ప్రజల మన్ననలు పొందాలి. వారి గుండెలో మనం నిలవాలి. అప్పుడే రాజకీయాలలో మనం ముందు వరసలో ఉంటాం. ఈ ఐదేళ్ల కాలంలో ఎంపీపీగా అనేక అనుభవాలు వచ్చాయి. ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిన ఓటర్లకు నమస్సుమాంజలులు.

నవ : మీరు రాజకీయంగా ఎవరిని అభిమానిస్తారు?

సూర్య : నేను రాజకీయాలలో రాణించడానికి ప్రత్యక్షంగా పరోక్షంగా జూపల్లి కృష్ణారావు సహకారం చాలా ఉంది. ఆయన సామాజిక స్పృహ కల్గిన నాయకుడు. రాజకీయ ఉద్దండుడు, నిశ్పక్షపాతి అయిన జూపల్లి దగ్గర పని చేయడం గర్వంగా పీలవుతున్నాను.

నవ : మీరు మునుముందు ఎటువంటి పదువులను కోరుకుంటున్నారు?

సూర్య : నేను ప్రజలను గౌరవించే వాడిని. జూపల్లి కృష్ణారావు అడుగు జాడల్లో నడుస్తున్నా వ్యక్తిని. నా రాజకీయ భవిష్యత్ నా చేతుల్లో లేదు. మా నాయకులు జూపల్లి, ఈ జిల్లా ప్రజలు నిర్ణయిస్తారు. నేను పాలకుడిని కాదు.. సేవకుడిలా పనులు చేస్తున్నాను. పదవి ఉన్నా లేకున్నా.. అనేక సమస్యల పట్ల నా దృష్టికి రాగానే స్పందిస్తున్నాను. ఎవరికి అన్యాయం జరగకుండా సమస్యలను పరిష్కారం చేస్తున్నాను. ఇరువర్గాల వారిని పిలిచి సమస్యలు అడిగి తెలుసుకొని ఇరువురి అంగీకారంతో ఒప్పందం కుదిరేలా చూస్తున్నాను.

నవ : ప్రజలకు మీరు ఇచ్చే పిలుపు ఏంటి?

సూర్య : ఏ విషయం అయినా పరిష్కారం కోసమైనా ఎంపిక కోసమైనా ప్రజలే న్యాయ నిర్ణేతలు. ప్రతీది ప్రజలు గమనిస్తున్నారు. సమయం వచ్చినప్పుడు తీర్పు చెబుతారు. ఆ పూటకు వచ్చి మీ కోసమే నేను అంటున్న వారిని ప్రజలే ఏరేస్తారు. సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం కోసం పనిచేసే నాయకులకే ప్రజల మద్దతు ఉంటుందని నేను ప్రగాఢంగా నమ్ముతున్నాను.

తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలి

- ట్రైనీ కలెక్టర్ గరీమ నరుల



నవ తెలంగాణ - మరికల్

తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని ట్రైనీ కలెక్టర్ గరీమ నరుల సూచించారు. గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణాల సమగ్ర సర్వేలో బాగంగా గురువారం మండలంలోని పెద్ద చింతకుంట, వెంకటాపూర్ గ్రామాలలో చేపట్టిన సర్వేను ట్రైనింగ్ కలెక్టర్ గరిమ నరుల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ మండలనికి 8మంది సూపర్వైజర్లు, 77 మంది, ఎన్యూమరేటర్స్, నియ మించి నట్లు తెలిపారు. మరికల్ పంచాయతీ సిబ్బంది, ఎంపీడీవో కార్యాల సిబ్బ ంది, తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, వ్యాపారస్తులు, రైతులు, ప్రతి ఒక్కరూ కులగణన సర్వేకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో కొండన్న, ఎంపీఓ పావని, మరికల్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్యాంసుందర్‌రెడ్డి, సోమయ్య, వెంకటాపూర్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ, పెద్ద చింతకుంట గ్రామ పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడీ టీచర్లు, ఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఊట్కూ ర్

మండలంలోని పగిడిమరి గ్రామంలో సామాజిక, విద్య , ఆర్థిక , కులగణన సర్వే సరళిని తహసీల్దార్ చింతారవి గురువారం పరిశీలించారు. ఎన్యూమరేటర్, కుటుంబ సభ్యులతో మాట్లాడి సర్వే ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం బీఎల్ఓతో ఆయన మాట్లాడుతూ శనివారం ,ఆదివారం జరిగే స్పెషల్ క్యాంపే యి న్. దేస్‌పై వివరించారు. రెండు రోజులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించి కొత్తగా ఫారం 6,7, 8ను సేకరించాలని సూచించారు. ఓటర్ లిస్టులో మార్పు లు, చేర్పులకు అవకాశం ఉన్నందున రాజకీయ పార్టీల నేతలు ఓటర్ లిస్టు పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ , ఎన్యూమ రేటర్‌లు పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా కార్యదర్శిని.. పరామర్శించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ - నారాయణపేట



సీపీఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న అనారోగ్యంతో హైదరాబాద్‌లో నిఖిల్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గురువారం సీపీఐ(ఎం) నారాయణపేట జిల్లా కార్యదర్శి జి. వెంకట్రామరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గోవింద్‌రాజ్ ఆయన్ని పరామర్శించారు. తొందరగా కోలుకోవాలని కోరారు. డాక్టర్‌ను సంప్రదించి మెరుగైన వైద్యం అందించాలని కోరినట్లు తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- ట్రాఫిక్ పోలీసులు



నారాయణపేట :

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ పోలీసులు సంతోష్, నరేష్‌లు అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ద్విచక్ర వాహనాలను నడిపిస్తున్న వాహనదారులకు త్రిబుల్ రైడింగ్ చేస్తున్న వారికి, మైనర్లకు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వీర సావర్కర్ చౌరస్తాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని చిన్న పిల్ల లకు వాహనాలు ఇవ్వడం వల్ల రాష్ డ్రైవింగ్ చేసి రోడ్డు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందని, ఎట్టి పరిస్థితుల్లో మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. త్రిబుల్ రైడింగ్‌లో వాహనాలను నడపరాదని అలా చేయడం వల్ల వాహనాలు కంట్రోల్‌కాక రోడ్డు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందన్నారు. వాహన దారులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని, ట్రాఫిక్ నియం త్రణకు ప్రజల సహకారం అవసరమని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. మైనర్లు రోడ్డుపైన తిరిగితే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ సంతోష్, నరేష్, హెచ్‌జీ ఆంజనేయులు, వాహనదారులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - నర్వ



నర్వ మండలంలోని కల్వాల గ్రామ మున్నూరు కాపు నూతన కమిటీని గురువారం నర్వ మండల అధ్యక్షుడు పీ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం గ్రామంలో మున్నూరు కాపు కులస్తులతో సమా వేశాన్ని ఏర్పాటు చేసుకొని చర్చించి అందరి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ ప్రధాన కార్యదర్శిగా బండి నారాయణ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా బండి గుండారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎర్పుల చింతన్న, ఎర్పుల విష్ణువర్ధన్, గడ్డల హరిష్,తో పాటు మరో పదిమంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మరాఠి శేఖర్ రెడ్డి మాట్లా డుతూ మున్నూరు కాపు సంఘం కోసం నిరంతరం పనిచేస్తా అన్నారు.నా మీద నమ్మకంఉంచి ఎన్నుకున్నందుకు ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మండలప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, గౌరవ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ఉపా ధ్యక్షులు ఆనంద్,హన్మంత్ రెడ్డి,కార్యదర్శి జనార్దన్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,సభ్యులు పల్లెరాంరెడ్డి,ఎం.రాంరెడ్డి నర్వ గ్రామఅధ్యక్షుడు పోతిరెడ్డి శరత్ రెడ్డి, మున్నూరుకాపు కుల పెద్దలు ఎర్పుల హనుమన్న, గడ్డల శేఖర్ రెడ్డి,రాంగుండం తదితరులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- షీ టీమ్ పోలీసులు



నవ తెలంగాణ - ఊట్కూర్

మహిళలు, విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తుల పట్ల ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన టీ సేఫ్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య అన్నారు . గురువారం మండలంలోని పెద్దజట్రం గ్రామంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు మాట్లాడుతూ. ప్రతిరోజు స్కూలు, కళాశాలకు వచ్చే విద్యార్థులు, మహిళలు టీ సేఫ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ప్రయాణం చేసే సమయంలో తప్పక ఉపయోగించుకోవాలన్నారు .మహిళలు, బాలికలు ఎక్కువగా తెలిసిన వారితోనే వేధింపులకు గురవుతున్నారని, అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, ధైర్యంగా ఉండి షీ టీమ్ పోలీసులకు సెల్ నెంబర్ 8712670398 కి లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలన్నారు. ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అలాగే విద్యార్థులు సెల్‌ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని, సెల్ ఫోన్ ఉపయోగించడం వల్ల సమయం వృథా తప్పా ఎలాంటి ప్రయోజనం ఉండదని సెల్ ఫోన్‌లో తమ ఫోటోలను అప్లోడ్ చేస్తే వాటిని అదునుగా చూసుకుని సైబర్ నేరగాళ్లు డీపీలను అశ్లీలంగా తయారు చేసి మోసం చేస్తారని, అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సాధించాలన్నారు. సైబర్ నేరగాళ్లు అనేక రకాలుగా మోసాలు చేస్తున్నారని అలాంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, భరోసా టీమ్ ప్రమీల, దేవి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - నారాయణపేట



వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తిసుకువచ్చి విక్రయించుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ రైతులకు సూచించారు. గురువారం నారాయణపేట మండలంలోని కొల్లంపల్లిలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రంను కలెక్టర్ తనిఖీ చేశారు. కొల్లంపల్లిలో ఐకేపీ ఆధ్వ ర్యంలో నడుస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి రైతులకు సన్న వడ్లకు రు. 500 బోనస్ ఇవ్వాలని అన్నారు. వరి ధాన్యం కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ రూ.2,320 బీ గ్రేడ్ రూ.2,300లకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకోవాలని, దళారులను ఆశ్రయించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

'కులగణన' చారిత్రాత్మకం : ఎమ్మెల్యే

నవతెలంగాణ - మక్తల్

అట్టడుగు వర్గాలుగా గుర్తింపబడిన అన్నీ వర్గాలకు సమచిత న్యాయం కల్పించే దిశగా కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి కులగణనకు నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిట శ్రీహరి అభిప్రాయపడ్డారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కులగణన సర్వేతోనే వెనుకబడిన కులాల అందరికీ అన్ని రంగాల్లోనూ సరైన ప్రాధాన్యత దక్కుతుందని గుర్తించి, కులగణనకు రాహుల్ గాంధీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం, దేశంలోనే తెలంగాణలో తొలిసారిగా కులగణన సర్వే చేపట్టడంతో వెనుకబడిన కులాల వారికి ఒక గుర్తింపు వస్తుందని వారికి సరైన న్యాయం జరిగే దిశగా చర్యలు త్వరలోనే ఉంటాయని స్పష్టం చేశారు. 6 నుంచి 24వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో చేపట్టే కులగణన సర్వేకు ప్రతి ఒక్కరూ విధిగా సహకరించాలని సూచించారు. మక్తల్ నియోజవర్గంలో సైతం చేపట్టే కులగణన సర్వేకు 7 మండలాలు, మూడు మున్సిపాలిటీల్లో పార్టీలకు చెందిన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఇతర కార్యవర్గం గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముందంజలో నిలిచి కులగణన సర్వే లో ప్రజలందరూ పాల్గొనేలా సహకరించాలని సూచించారు. కులగణన సర్వేకు ఎలాంటి పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదని , కేవలం ప్రతి కుటుంబానికి సంబంధించిన 65 అంశాలతో సమాచారాన్ని మాత్రమే సేకరించటం జరుగుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పెద్దలతో ఒక వార్ రూమ్ ను ఏర్పాటు చేసి కులగణనపై





ఎలాంటి సందేహాలున్న నివృత్తి చేసే విధంగా తోడ్పాటు అందిస్తారని సూచించారు.

కోర్టు ఏర్పాటును .. పండుగల నిర్వహించుకుందాం..

స్వాతంత్ర్యం ఏర్పడిన నాటి నుంచి మక్తల్‌లో కోర్టు ఏర్పడాలన్నది ఇక్కడి ప్రజల చిరకాల కోరిక అని, అతి త్వరలో కోర్టు ఏర్పాటు నెరవేరబోతుందున ఆ కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించుకుందామని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. కోర్టు ఏర్పాటుకు పార్టీల కతీతంగా అందరు ముఖ్య నాయకులను పిలుద్దామని, కార్తీక మాసంలోనే కోర్టును ప్రారంభించి పండుగలా నిర్వహించుకోవాలని సూచించారు. కోర్టు ఏర్పాటు కోసం ప్రభుత్వం బడ్జెట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ప్రతినెలా దాదాపు రూ.10 లక్షలనిధులతో కోర్టు త్వరలోనే ప్రారంభం కానందని తెలిపారు. ఈ సందర్భంగా కోర్టు ఏర్పాటు కోసం దాదాపు 50 సార్లు పైగా సెక్రటేరియట్‌కు ఎమ్మెల్యే వచ్చారని అడ్వకేట్లు తెలిపారు. స్థానికుడైన ఎమ్మెల్యే కృషితోనే కోర్టు కల సాకారం అవుతుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేకున్యాయవాదులందరూ మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దత్తాత్రేయ, నీరజ్, సురేందర్, రామ్మోహన్, సూర్య ప్రకాష్ , రంకుల ఆనంద్, శివ నాయకులు బోయ రవికుమార్, ఆనంద్ గౌడ్, చంద్రకాంత్ గౌడ్, కావలి తాయప్ప, కావలి రాజేందర్, వడ్వాట్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

నవ తెలంగాణ - ఊట్కూర్



మాదాసి కురుమ ఉప కులాలలో కురుమ, కురువలను ఎస్సీలుగా నమోదు చేయవద్దని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కొక్కు శంకర్ ,భరత్ , కొక్కు నర్సింలు, బక్కి తిమ్మప్ప, కొండన్న అన్నారు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా దళిత ప్రజా సంఘాల పిలుపుమేరకు అంబేద్కర్ యువజన సంఘం ఊట్కూర్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఊట్కూర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చింతా రవికి అక్రమ మాదాసి కురుమ కుల నమోదులను చేపట్టకూడదని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రియాశీలకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, కులగణనలో భాగంగా ఇంటింటి కుటుంబ సర్వేలో అంటరానితనం లేని వారు, సామాజికంగా వివక్షత ఎదుర్కొని వారీగా ఉన్న బీసీ .బీ వర్గానికి చెందిన కురుమ/కురుబ గ్రామీణ ప్రాంతాలలో మమ్ములను కురువలుగా పిలుస్తారని, మేము ఎస్సీ జాబితాలోని మాదాసి కురువ, మదారి కురువ కులానికి చెందినవారిమే అని దొడ్డిదారిన ఇప్పటికీ చాలా మంది ఎస్సీ సర్టిఫికెట్లు పొందు తున్నారని పేర్కొన్నారు.అలాంటివారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేలో తప్పుడు సమాచారంతో ఎస్సీలుగా నమోదు చేయించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ఆంధ్ర, రాయల సీమల లోని కొన్నిప్రాంతాల్లో మాత్రమే ఉండి, ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో లేని వీరు ఎస్సీ జాబితా లోని మాదాసి కురువ, మదారి కురువలుగా నమో దు చేయించుకుని నిజమైన ఎస్సీల విద్యా ఉద్యోగ, ఆర్థిక అవకాశాలను కొల్లగొట్టే ప్రమాద ముందన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మాదాసి కురువ, మదారి కురువలు లేరని, ప్రస్తుతం ఇక్కడ ఉన్న వారంతా బీసీ. బీ .గ్రూపులోని కురువ, కురుమలు వారికి అంటరానితనం సామాజిక ఆర్థిక వెనుకబాడుతనం లేదని, అప్పట్లో ఉమ్మడి మహబూబ్ నగర్ కలెక్టర్‌గా టీ కే శ్రీదేవి సర్వే నిర్వహించి చెప్పారన్నారు. ప్రస్తుత సర్వేలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మాదాసి కురువ మదారి కురువలను ఎస్‌సీ జాబితాలో ఎక్కడా నమోదు చేయవద్దని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కొక్కు శంకర్ కొండన్. భరత్ కొక్కు నరసింహులు బక్కి తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - క్రిష్ణా



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక కులగణన సర్వేలో మాదాసి కురువ, మాదరి కురవలను ఎస్సీలుగా నమోదు చేయవద్దని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఉమ్మడి జిల్లా దళిత ప్రజా సంఘాల నాయకులు పిలుపుమేరకు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ దయాకర్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మాదాసి కురువ, మదారి కురువలు లేరని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లేనటువంటి వీరు ఎస్సీ జాబితాలోని మాదాసి కురువ మాదారి కురువలుగా నమోదు చేయించుకుని నిజమైన ఎస్సీలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక అవకాశాలను కొల్లగొట్టే ప్రమాదం ఉందని, ప్రస్తుత సర్వేలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న మాదాసి కురువ మాదారి కురువలను ఎస్సీ జాబితాలో ఎక్కడ కూడా నమోదు చేయవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం హిందూపూర్ బుశప్ప, సుభాష్, అనిల్ కుమార్, మహదేవ్, నర్సాప్ప, వెంకటేష్, అశోక్, మారెప్ప, అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యంతో.. బాలింత మృతి

నవతెలంగాణ - మక్తల్



ఫైల్‌ఫోటో

మండలంలోని గడ్డంపల్లి గ్రామానికి చెందిన దీపికను (26) కర్ణాటక రాష్ట్రం సబ్బపురంకు చెందిన శివకు ఇచ్చి వివాహం జరిపించారు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు. మూడో కాన్పు కోసం మంగళవారం మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి రాగా బుధవారం ఉదయం 11 గంటలకు నార్మల్ డెలివరీ అయ్యి ఆడ పాపకు జన్మనిచ్చింది. రక్తం తక్కువగా ఉందని డాక్టర్లు రక్తం ఎక్కించారు. సాయంత్రం నాలుగు గంటలవరకు ఆరోగ్యంగా ఉన్న దీపిక పరిస్థితి హఠాత్తుగా విషమించడంతో వివిధ టెస్టులు చేసి నారాయణపేట జిల్లా కేంద్రానికి వెళ్లాలని బంధువులకు తెలిపారు. హుటాహుటీనా దీపికను జిల్లా కేంద్రం ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారని కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపారు. దిగ్భ్రాంతికి గురైన కుటుంబ సభ్యులు వెంటనే దీపిక మృతదేహంతో రాత్రి ఒంటిగంటకు మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని వైద్యులతో వాగ్వాదానికి దిగారు. దీంతో వైద్యులు ఒక గదిలోకి వెళ్లి లోపలే ఉండిపోయారు. ప్రస్తుతం దీపిక మృతదేహం పోస్టుమార్టం గదిలో ఉంచారు. దీపిక ఆరోగ్య విషయమై చివరి వరకు తమకు ఎందుకు తెలపలేదని, ఉదయం నుంచి ఆరోగ్యంగా ఉన్న దీపిక పరిస్థితి ఎలా విషమించిందని, ఇది ముమ్మాటికి వైద్యుల నిర్లక్ష్యమేనని ఇట్టి విషయమై తాము ఆస్పత్రి ముందు ఆందోళన చేపడతామని బంధువులు తెలిపారు.

బాలింత మృతిపై విచారణ జరిపించాలి ..



మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో గడ్డంపల్లికి చెందిన మహిళ మృతి చెందిన ఘటనపై కలెక్టర్ విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి నష్టప రిహారంగా రూ. 20 లక్షలు చెల్లించాలని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి గోవింద్ రాజ్ డిమా ండ్ చేశారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే డెలివరీ చేసుకోవాలని ఒకవైపు ప్రభుత్వం చెబు తున్నదని, మరోవైపు ఆసుపత్రి సిబ్బంది రోగులు, గర్భిణుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పరిస్థితి ఈ ఘటనతో తేటతె లమవుతున్నదన్నారు. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని బాధ్యులను కఠినంగా శిక్షించి బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

కార్మిక రాజ్య స్థాపనకు ఉద్యమిద్దాం : టీయూసీఐ

నవతెలంగాణ - మక్తల్



శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుదాం.. కార్మిక రాజ్య స్థాపన కోసం ఉద్యమిద్దామని టీయూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. సూర్యం కార్మిక వర్గానికి పిలుపు ఇచ్చారు. గురువారం రష్యా విప్లవ యోధుడు వీ ఐ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా టీయూసీఐ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సదస్సును మార్కెట్ యార్డులో నిర్వహించారు. ఈ సదస్సుకు టీయూసీఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ అధ్యక్షత వహించిగా ముఖ్య వక్తగా టీయూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం , సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బీ రాము , డివిజన్ కార్యదర్శి ఏ సలీం, టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ నరసింహ , టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు బోయిన్పల్లి రాము ,ఏజీ భుట్టో ,టీయూసీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎదురింటి నరసింహులు మాట్లాడుతూ 1917 నవంబరు 07 నా రష్యా దేశంలో కార్మిక వర్గం అధికారంలోకి వచ్చిందని అన్నారు. కార్మిక రాజ్య స్థాపనకు కార్మిక వర్గానికి నాయకత్వం వహించింది వీఐ లెనిన్ మహాశయుడు అని అన్నారు. 2024 నాటికి లెనిన్ మరణించి 100 సంవత్సరాల సందర్భంగా శత వర్ధంతి సదస్సును నిర్వహించడం జరిగిందన్నారు.దేశంలో నేడు కార్మిక వర్గం హక్కులు హరించబడుతున్నాయన్నారు. ఎనిమిది గంటల పని దినం లేదని అన్నారు. కనీస వేతనాలు రూ. 26వేలు నిర్ణయించాలని కోరారు. భారత పాలకవర్గాలు పెట్టుబడిదారులకు అప్పులు మాఫీ చేసినట్టుగా కార్మికులకు రైతాంగం కు చేయడం లేదని అన్నారు. వేతన జీవులైనటువంటి కార్మికులను శ్రమ దోపిడీ చేసిలక్షల కోట్లకు పడగలెత్తుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లెనిన్ స్ఫూర్తిగా భారత కార్మిక వర్గం పోరాటమార్గాన్ని ఎంచుకొని అధికారాన్ని చేజిక్కించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఈశ్వరయ్య , కొలిమి రాములు , ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఈసరి రమేష్ , మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నాయకులు డి నరసింహ , రామచంద్రి కేశవులు కొండప్ప హుస్సేన్ అప్ప హమాలి వర్కర్స్ యూనియన్ ఆనందు, మోహన్ రెడ్డి, రాజు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చెన్నప్ప, కనకరాయుడు , చిన్నబాలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

- మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట పట్టణంలోని శ్రీనగర్ కాలనీ రెండో వార్డు ప్రజలు తమ వార్డు సమస్యలను మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ దృష్టికి తీసుకురాగా అందుకు స్పందించిన మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య వార్డు వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. అవార్డులోని ప్రధాన రోడ్డు ఇబ్బందిగా ఉందని ద్విచక్ర వాహనాలు నడవడానికి ఇబ్బందికరంగా ఉందని తెలపడంతో స్పందించిన మాజీ కౌన్సిలర్ ట్రాక్టర్లతో మొరం తెప్పించి చదును చేయించారు. వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధికారం ఉన్న లేకున్నా సమస్యలు పరిష్కరించేందుకు ప్రజల ముందుకు వస్తానని అన్నారు. వార్డు ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్న వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని కాకర్ల నారాయణమ్మ వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. ట్రాక్టర్లతో మొరం తెప్పించి రోడ్డు చదును చేసినందుకు అవార్డు ప్రజలు మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ కు కృతజ్ఞతలు తెలిపారు.



గడ్డివాముకు నిప్పు ..

నవ తెలంగాణ - క్రిష్ణా

గుర్తు తెలియని వ్యక్తులు గడ్డివాము దగ్ధం చేసి పంటలకు నిప్పంటించే ప్రయత్నం చేసిన ఘటన నారాయణపేట జిల్లా కృష్ణ మండలంలోని గుడే బల్లూరు గ్రామ శివారులో గురువారం చోటుచేసుకుంది. బాధితులు మ్యాతరి తాయప్ప తెలిపిన వివరాలు ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి తన ఆరు ఎకరాలు పత్తి పొలం,రెండు ఎకరాల వరి పంటకు నిప్పు పెట్టిన తేమ ఉన్నందుకు నిప్పు అంటుకోకపోవడంతో పత్తి పొలం పక్కన ఉన్నా నాల్గు ట్రాక్టర్ల గడ్డివాము, సేద్యానికి అవసరమయ్యే పని ముట్లుకు నిప్పు పెట్టిడంతో దాదాపు అరవై వేల నష్టం వాటిల్లినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పొలం వద్దా ఉన్నా రూమ్‌లో దా దాపు 30 క్వింటాళ్ల పత్తి ఉన్నా గుర్తించకుండా వెళ్లినట్లు , రూమ్‌లో ఉన్నా పత్తి నిప్పు పెట్టినట్లుయితే భారీగా నష్టం జరిగేదని అన్నారు. ఈ విషయమై పోలీస్‌లకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.



క్యాన్సర్‌పై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

"నేషనల్ క్యాన్సర్ అవేర్నెస్ డే."... సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్‌డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రాణాంతకమైన వ్యాధి క్యాన్సర్‌పై డిగ్రీ విద్యార్థులకి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జె సంధ్య కిరణ్ మై ముఖ్య అతిథిగా హాజరై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ అనేది అందరికీ వస్తుందని , తొలిదశలో గుర్తించి ట్రీట్మెంట్ తీసుకుంటే నయం కావచ్చని, మూడవ నాలుగవ స్టేజీలో ఉన్నట్లయితే ప్రాణాంతకమని, ప్రతిఒక్కరూ ఫిజికల్ఎక్సర్సైజ్, ఇమ్యూనిటీ పెంచుకోవాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కలిందర్ భాష, వివిధ ఫ్యాకల్టీ లెక్చరర్స్, క్యాన్సర్లపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ సీడీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శ్యాంసుందర్, డిగ్రీ కాలేజ్ లెక్చరర్స్, డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి



నవతెలంగాణ - గట్టు

కులగణ సర్వేలో తప్పుడు సమాచారం అందించే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్ఎస్పీ జిల్లా అధ్యక్షులు సునంద్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బుడకల ప్రకాష్ గురువారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ చెన్నయ్యకు వినతి అందజేశారు. కులగణన సర్వేలో బీసీ (బీ) గ్రూపుల కురువ కులానికి చెందిన వారు ఎస్సీలమని, మాదాసి మాదారి కురుమలమని తప్పుడు సమాచారం అందించే అవకాశాలు లేకపోలేదని పేర్కొన్నారు. ప్రత్యేక దృష్టి పెట్టి ఉమ్మడి మహబుబనగర్ జిల్లాలో అప్పటి కలెక్టర్ శ్రీవేవి ఈ ప్రాంతంలో మాదాసి కురువలు లేరని ప్రోసిడింగ్స్ ఇచ్చినట్లు తెలిపారు. అక్రమంగా తీసుకు వచ్చిన జీవో 19 ని కూడా రద్దు చేయాలని కోర్టులో కేసు ఉన్నట్లు పేర్కొన్నారు. మండలంలో బి సి బి జాబితాలో ఉన్న కురువలను సర్వేలో జాగ్రత్తగా పరిశీలించాలని కోరారు. కులగణన సర్వే పారదర్శకంగా నిర్వహించాలన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ - గట్టు

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయుడు నరసింహులుగౌడ్ ఆధ్వర్యంలో చెకుమకి సైన్స్ జనవిజ్ఞాన వేదిక- తెలంగాణ నిర్వహిస్తున్న చెకుముకి సైన్సు సంబురాలు 2024కు సంబంధించిన పోస్టర్లను గురువారం విడుదల చేశారు. అనంతరం విద్యార్థులకు పాఠశాలలో చెకుముకి పరీక్ష నిర్వహించి, విద్యార్థుల్లో నెలకొన్న మూఢనమ్మకాలను తొలగించడం, విజ్ఞానపర ప్రగతి సాధించవచ్చని పరీక్ష నిర్వహించారు. అనంతరం ప్రతి పాఠశాల నుంచి మండల స్థాయి వరకు 21వ తేదీన మండలంలోని పరీక్ష ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ ఎస్ టీ యూ జిల్లా అధ్యక్షులు రమేష్, వెంకటేష్, నరసింహులు, పరశురాం, వీరేష్, మధుసూదన్, రమేష్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

మహిళల మానప్రాణాలకు రక్షణ ఎదీ..?


- పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఇక్బాల్‌పాషా



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో మహిళల మానప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఇక్బాల్ పాషా, జిల్లా కో కన్వీనర్ డీ. హనుమంతు బుధవారం ఓ సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. అభం,శుభం తెలియని బాలికల నుంచి అమాయక మహిళల దాకా అఘాయిత్యాలు, అత్యాచారాలు, హత్యలకు గురిచేయడం అర్థబలంతో, అంగబలంతో, నీచ రాజకీయాల దన్నుతో బలాదూర్‌గా శిక్షల నుంచి తప్పించుకు తిరగడం గద్వాల గుండాలకు వెన్నుతో పెట్టిన విద్యగా చలామణి కావడం అత్యంత దౌర్భాగ్యమనీ అన్నారు. గతంలో సరస్వతి పాఠశాలలో చదువుచుండిన హైస్కూల్ విద్యార్థిని లక్ష్మి పై, కొట్టం కాలేజి విద్యార్థిని ఆసియా బేగంపై జరిగిన అత్యాచార మార ణకాండ నుంచి ఇటీవల న్యూడ్‌కాల్స్ రూపంలో సభ్యసమాజం తలదిం చుకు నేట్లు ఎందరో అమ్మాయిలపై జరిగిన అఘాయిత్యాలకు పాల్పడిన సంఘ టనల దాకా వీటన్నిటి వెనుక చక్రం తిప్పిన అదృశ్య శక్తులు చట్టానికి చిక్కకుండా ఆడిన చదరంగం లోకానికంతా తెలిసినా నేరస్తుల్ని శిక్షించాల్సిన వ్యవస్థలు రాజకీయ ప్రాభల్యాలతో మౌనం వహిస్తూవస్తున్న పర్యవసానాలు సమాజానికి సవాలుగా పరిణమిస్తున్నాయనీ అన్నారు. మైనర్ బాలిక వడ్డే రాజేశ్వరితో ఇంటి చాకిరీ చేయించుకోవడంతో పాటు దొంగతనం మోపడం, ఆత్మహత్యకు పురికొల్పడం వల్ల చికిత్స పొందుతూ అకాల మృతికి గురైన సంఘటన దాకా హత్యల న్నింటిపై సీబీఐ తో సమగ్ర విచారణ జరిపించి దోషుల్ని శిక్షించాలని, నవంబర్ 8న రాజేశ్వరి మృతికి కారణమైన సీడ్ మాఫియా బండ్ల రాజశేఖర్ రెడ్డిని అరెస్టుచేయాలని గద్వాలలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని నడిగడ్డ ప్రజాస్వామిక వాదులకు విజ్ఞప్తి చేశారు.

చెకుముఖి పాఠశాల స్థాయి..
సైన్స్ టాలెంట్ పరీక్ష విజయవంతం



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలు, గురుకుల. కస్తూర్బా, ప్రైవేట్ పాఠశాలల స్థాయిలో గురువారం నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. విజయవంతం కావడానికి సహకరించిన గౌరవ ప్రిన్సిపాల్ , ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయ బృందానికి జనవిజ్ఞాన వేదిక జోగులాంబ గద్వాల జిల్లా తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు మండల స్థాయిలో ఈ నెల 21-11-2024 ఆయా మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, పాఠశాల స్థాయిలో గెలుపొందిన టీం పేర్లను జన విజ్ఞాన వేదిక మండల బాధ్యులకు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జిల్లా అధ్యక్షులు రుషి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి, చెకుముకి పరీక్ష కన్వీనర్ ఎల్లస్వామి, కోశాధికారి వేమరెడ్డి, జేవీవీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రేపు పాలమూరులో గాయకుల ఎంపిక



ధరూరు : జోగులాబ గద్వాల జిల్లాలోని వివిధ మండలాలలో సింగర్‌గా పాటలు పాడుతూ కళాకారులు గురువారం మహబూబ్‌నగర్‌లో జరిగే (సింగర్) గాయకుల ఎంపికకు సింగర్స్ పాల్గొనాలని నీలహళ్లి చరణ్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. శనివారం మహబూబ్‌నగర్లోని సొసైటీ బిల్డింగ్ తెలంగాణ చౌరస్తా మహబూబ్‌నగర్ ఉదయం 10:30 గంట లకు సింగర్స్ పాల్గొనాలని కోరారు. ఈ అవకాశాన్ని జోగులంబ జిల్లా కళాకారులు ఉప యోగించుకోవాలని జానపద కళాకారులు తెలిపారు. గాయకుల ఎంపిక కవి గాయకుల సంగీత దర్శకులు రచించిన కనీసం 100 సంవత్సరాల పల్లె చరిత్ర గ్రామీణ జీవన విధానం సంస్కృతి సంప్రదాయాలను మననీయ విలువలను చాటి చెప్పే విధంగా అప్పటి యాస భాషలతో కూడిన విలువైన సాహిత్య భావితరాలకు అందించాలని ఉద్దేశంతో భావితరాలకు గేయానికి రచించి 243 గాయకులతో పాడించి చరిత్రలో నిలిచిపోయేలా కార్యక్రమాలు చేయాలని ఆలోచనతో ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రాంతాల నుంచి గాయని గాయకుల ఎంపిక చేసే కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కళాకారులందరూ తరలివచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కవి రచయిత వరంగల్ శ్రీనివాస్ జోగులమ్మ గద్వాల జిల్లా కళాకారులకు పిలుపునిచ్చారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించిన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ (అనుబంధం)జనరల్ బాడి సమావేశాకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దశాబ్దాల నుంచి మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ పేరుతో కార్మికులు విధులను నిర్వహిస్తున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరికి ఉద్యోగ భద్రత కల్పించడం లేదని విమర్శించారు . ఆధునిక కాలంలో తమ చేతులతో పారిశుధ్య పనులను నిర్వహిస్తున్న కార్మిక వర్గాన్ని శ్రమ దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. అత్యున్నత న్యాయస్థానాలు సైతం సమానపనికి సమాన వేతనాలు చెల్లించాలని చెప్పినప్పటికీ పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించడం లేదని అన్నారు. చెల్లించే వేతనాలను సైతం రెగ్యులర్‌గా ఇవ్వకుండా నెలల తరబడి పెండింగ్లో పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పీఎఫ్ , ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించకుండా కార్మికులతో వెట్టి చేయిస్తున్నారన్నారు.మున్సిపాలిటీలలో విధులు నిర్వహి స్తున్న కార్మికులకు రక్షణ పరికరాలు, సబ్బులు నూనెలు వంటివి సక్రమంగా అందజేయకుండా వారి ఆరోగ్యాన్ని, ప్రాణాలను సైతం పణంగా పెట్టిపట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారన్నారు. అలాంటి కార్మికుల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి సరికాదని అన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు పదవి విరమణ పొందిన తరువాత వారి వారసులను విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు . ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధానాలను కార్మికవర్గం అర్థం చేసుకొని సంఘటితంగా పోరాడి సమస్యల పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలం గాణ



మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులుగా శివ , డీ.రవి కోశాధికారిగా మహేష్ , ఉపాధ్యక్షులుగా దౌలమ్మ ,రఘు , సహాయ కార్యదర్శిగా కే. రాజు, టీ. హనుమంతు, సభ్యులుగా పాండు , హరి , శంకర్ , వెంకటేష్ , లలితా లక్ష్మీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ ,మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఘట్టన్న , కార్మికులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను, బాల్య వివాహాలను, అరికట్టేందుకు అధికారులందరూ సమన్వ యంతో పని చేయాలని కలెక్టర్ బీ. ఎం. సంతోష్ అన్నారు.గురువారం కలెక్టర్ కార్యాల యంలోని కాన్ఫరెన్స్ హాలులో మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ కోసం జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గట్టు, కేటీ దొడ్డి, మల్దకల్ మండలాల్లో అధికారులు ప్రత్యేక దృష్టి సారించి బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు చేపట్టా లన్నారు. అందుకుగాను గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి డ్రాప్ అవుట్ అయిన పిల్లలు తిరిగి పాఠశాలల్లో చేరే విధంగా కృషి చేయాలన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ ను నిర్మూలించేందుకు పోలీసు శాఖ కూడా పూర్తి సహకారం అందించాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు బడి మానేసిన 945 పిల్లలను గుర్తించి, వారికి కౌన్సెలింగ్ నిర్వహించి 800 మందిని తిరిగి పాఠశాలల్లో



చేర్పించినట్లు తెలిపారు. రెస్క్యూ చేసిన బాల కార్మికులను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పాఠశాలల్లో వెంటనే చేర్చుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం అధికారులతో కలిసి ప్రతిక్షణం అప్రమత్తం - సురక్షితం అనే కరపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, జెడ్పీ సీఈఓ కాంతమ్మ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, లేబర్ ఆఫీసర్ మహేష్ కుమార్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ప్రియాంక, బీసీ, ఎస్సీ సంక్షేమ శాఖల అధికారులు రమేష్ బాబు, సరోజ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు జయ భారతి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రవి, సీడీపీఓలు, వైద్య, పోలీసు, వివిధ శాఖల సహాయ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య

నవతెలంగాణ - జోగులంబ గద్వాల

పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన బీఆర్ఎస్వీ విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్వీ కమిటీలద్వారా విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్ర పూరిత మోసాలని వివరిస్తామన్నారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేస్తామని నమ్మించి డీఎస్సీ అభ్యర్థులను నిం డా ముంచారన్నారు. నిరుద్యో గులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. గురుకులాల్లో మౌలిక వసతులను గాలికి వదిలేశారని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు



పది పాస్ అయితే రూ.10 వేలు, ఇంటర్ పాస్ అయితే రూ.15 వేలు, డిగ్రీ పాస్ అయితే రూ.25 వేలు, పీజీ పాస్ అయితే రూ.50 వేలు , పీహెచ్డీ పాస్ అయితే రూ.5 లక్షలు ఇస్తా మన్న సంగతి ఏమైందని ప్రశ్నించారు. సాంఘిక సంక్షేమ హాస్టల్లో , 1023 గురుకులలో తక్షణమే మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రూప్-1లో జీవో 29 రద్దు చేయాలన్నారు.జిల్లా కేంద్రంలో బీ.ఎడ్ కళాశాల, టీటీసీ కళాశాల, నవోదయ స్కూల్స్, కేంద్రీయ విశ్వవిద్యా లయాలు, మోడల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు.విద్యార్థులకు ఉచిత బస్సు బస్సు పాస్ సౌకర్యం కల్పిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు మాజ్, మాధవ్, భషీర్, భువన్, తాంజీల్, ప్రశాంత్, మహేష్ పాల్గొన్నారు.

మాదిగల ధర్మ యుద్ధ మహాసభకు..
తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని ఆయా గ్రామాల నుంచి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని విజన్‌గార్డెన్‌లో నిర్వహించిన మాదిగల ధర్మయుద్ధ మహాసభ సదస్సుకు జోగులాంబ గద్వాల జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ ఆధ్వర్యంలో ఆయా మండలాల ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు గద్వాల రైల్వే స్టేషన్ నుంచి భారీ ఎత్తున తరలి వెళ్లారు. తరలివెళ్లిన వారిలో జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నీలిపల్లి మోషన్న జిల్లా ఉప సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు పాల్వాయి ఎస్.రంజిత్ కుమార్, అడ్వకేట్ నాగరాజు, మాజీ జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి నీలహళ్లి చరణ్ మాదిగ, మల్దకల్ మండల ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు మద్దెలబండ లక్ష్మన్న మాదిగ, శెట్టి ఆత్మకూర్ ఏబేలు, ప్రశాంత్, రాజు, అంజి, వెంకటాపురం దేవరాజు, కుర్తిరావుల చెరువు కృష్ణ, నీలిపల్లి ఉపేంద్ర,



శెట్టి ఆత్మకూర్ గాబ్రేలు, మోషన్న, బిజ్వారం తిరుమలేష్ తదితరులు ఉన్నారు.

నవ తెలంగాణ - గట్టు

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ



ఆదేశానుసారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని విజన్ కన్వెన్షన్‌లో నిర్వహించిన మాదిగల ధర్మయుద్ధ మహాసభ సదస్సుకు గట్టు మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బలిగేర ఏసన్న ,ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి తూమ్ డేవిడ్ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు చాగదోన తిమ్మన్న ఆధ్వర్యంలో గట్టు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు, ఆయా గ్రామాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యకర్తలు కలిసి పాలమూరుకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సామెల్ మాజీ సర్పంచ్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గట్టు మండల కన్వీనర్ బల్గేర మోజెష్, పెద్దసామెల్, సుదర్శన్, చెన్నయ్య చిన్న సామెల్, జర్జు, చిన్న అబ్రహం, భీమన్న ఇందువాసి,దానెల్ ప్రసన్న, రాజు, గంగిమన్ దొడ్డి మాజీ సర్పంచ్ సంతోష, యు నర్సింహులు, అగ్గెప్ప తిక్కన్న భాస్కరు తుగ్గిలి తిమోతి సవారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీ.వీ రామన్ జయంతి



నవతెలంగాణ - అయిజ రూరల్

సర్ సీ.వీ.రామన్ భారతదేశపు అత్యంత ప్రసిద్ధ భౌతిక శాస్త్రవేత్తలలో ఒకరని బీజేపీ అయిజ పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్ రెడ్డి అన్నారు. గురువారం అయిజ మండల కేంద్రంలో సీ.వీ రామన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1928లో రామన్ ఎఫెక్ట్ యొక్క సంచలనాత్మక ఆవిష్కరణకు ప్రసిద్ధి చెందాడని, కాంతి పరిక్షేపణ రంగంలో సీ.వీ రామన్ మార్గదర్శక కృషి ఆయనకి 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని సంపాదించిపెట్టిందని అన్నారు. ఫిబ్రవరి 28, 1928న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నందుకు ఆయన కీర్తించబడ్డాడని అన్నారు. సీ.వీ రామన్ జీవిత చరిత్ర, విజయాలు, భారతదేశం గర్వపడేలా చేయడంలో ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భీమన్న, కృష్ణ, వెంకటేష్, మల్లయ్య, అరుణ్, ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బదిలీలపై విచారణ జరపాలని ..
కలెక్టర్, డీఈఓలకు వినతి



నవతెలంగాణ - అయిజ రూరల్

జోగులాంబ గద్వాల జిల్లాలో తెలంగాణ టీచర్స్ బదిలీలు 2023-24 ఎస్పీఓయూఎస్ఈ కేటగిరి కింద నిబంధనలకు విరుద్ధంగా బదిలీ అయిన స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ ఉపాధ్యాయుల విషయంలో విచారణ చేపట్టాలని కోరుతూ ఉపాధ్యాయులు గురువారం కలెక్టర్, డీఈఓలకు వినతిపత్రం సమర్పించారు. జిల్లాలో ఎస్జీటీలు 135 మంది, ఎస్ఏలు 57 మంది ఉపాధ్యాయులు ఎస్పీఓ యూఎస్ఈ పాయింట్స్ ని దుర్వినియోగం చేసుకుని, తప్పుడు ఆప్షన్స్ పెట్టు కుని వారికి నచ్చిన స్థానాలకు బదిలీ కావడం జరిగిందని, గతంలో పనిచేసిన డీఈఓ, ఎస్పీఓయూఎస్ఈ కేటగిరి కింద అప్లై చేసుకున్న ఉపాధ్యాయుల అప్లికేషన్లు వెరిఫై చేయకుండహుటాహుటీన బదిలీ ఉత్తర్వులను జారీచేశారని వినతిలో పేర్కొన్నారు. ఉన్నతాధికారులు బదిలీలలో నియమ, నిబంధనలు పాటించాలని ఆదేశిస్తే జోగులాంబ గద్వాల జిల్లాలో గతంలో పనిచేసిన డీఈఓ ఆదేశాలను భేఖాతార్ చేసి ఆర్డర్లను అక్రమంగా బది లీలు చేపట్టినట్లు తెలిపారు. అంగట్లో అన్నీ వున్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా ఎస్పీఓయూఎస్ఈ బదిలీలలో అన్నీ అర్హతలు ఉన్నా డీఈఓ అవేవి పట్టించుకోకుండగాచేశారని భాదితులు ఆవేదన వ్యక్తంచేశారు. ఎస్పీఓ యూఎస్ఈ పాయింట్లు దుర్వి నియోగం చేశారన్న ఆరోపణలపై ప్రభుత్వం 11 మంది జీహెచ్ఎంలను కొన్ని రోజులకిందటే సస్పెండ్ చేయగా మరి గద్వా జిల్లాలో దాదాపు 192 మందిలో చాలావరకు ఉపాధ్యాయులపై వేటు పడుతుందా? అనేది అధికారుల చేతిలో ఉందని, 11 మంది జీహెచ్ ఎంలను సస్పెండ్ చేసిన ఘనత ప్రస్తుత డీఈఓ రవీందర్ కే దక్కుతుందని అన్నారు. ఆ జిల్లాలో చర్యలు చేపట్టినట్టు గద్వాల జిల్లాలో 192 మంది ఉపాధ్యా యులలో ఎంతమంది ఉపాధ్యాయులపై ఎలా ంటి చర్యలు తీసుకుంటారో, గతంలో నిబంధనలకు విరుద్ధంగా పనిచేసిన డీఈఓపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో.. బదిలీలకు సహకరించిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాల్సిందే మరి.

చికిత్స పొందుతున్న మైబును..
పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ - గట్టు

పాము కాటుకు గురై జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బల్గెర గ్రామానికి చెందిన మైబును బీఆర్ఎస్ నాయకులు శేఖర్ నాయుడు, ఎస్.రాము, బాసు గోపాల్, ముని మౌర్య తదితరులు గురువారం పరామర్శించారు.

